TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది.. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు.. ..ఎడిటర్ డెస్క్ 94916 23567

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 15 | ఎడిటర్ : కందాడి మహేందర్ రెడ్డి | మంగళవారం, జూన్,16, 2026 | పేజీలు : 8 | వెల : రూ.4/-



## వేములవాడ రాజన్న ఆలయ పునర్నిర్మాణం..
# శరవేగంగా అభివృద్ధి పనులు..

**రాజన్న సిరిసిల్ల,జూన్,15:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు శరవేగంగాసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, దేవాదాయ శాఖ మంత్రి,ఉమ్మడి జిల్లా మంత్రుల సహకారంతో ఈ చారిత్రాత్మక ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నా మని ఆయన స్పష్టం చేశారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని విస్తరించాలని భక్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. భక్తుల కలల ను సాకారం చేస్తూ, ఆగమ శాస్త్రం ప్రకారం శృంగేరి పీఠాధిపతుల సూచనలతో రూ. 150 కోట్ల అంచనా వ్యయంతో ఆలయ విస్తరణ పనులు ముమ్మరంగా జరుగుతు న్నాయి. విటిడిఎ) వైస్ చైర్మన్, దేవాదాయ శాఖ అధికారులు పరస్పర సమ న్వయంతో పనులను వేగవంతం చేశారు.ఆలయ అభివృద్ధికి ఎన్ని నిధులైనా కేటాయి ంచడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని, ఆయన కంకణబద్ధులై ఈ ప్రాజె క్టును ముందుకు తీసుకెళ్తున్నారని ప్రభుత్వ విప్ తెలిపారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో
# ప్రజలకు చేరువయ్యాం...

- కొన్ని విభాగాలు ఇంకా ప్రజల్లోకి వెళ్లలేక పోయాయి - అన్ని శాఖలు చేపట్టిన కార్యక్రమాలకు ప్రచారం కల్పించాలి
- గ్రామాల్లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి - మీడియా, డిజిటల్ మీడియా ద్వారా చేసిన పనులకు ప్రాచుర్యం - క్షేత్రస్థాయిలో వెళ్లని అధికారులపై చర్యలు తప్పవు - ప్రగతి ప్రణాళికపై సచివాలయంలో సిఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్,జూన్15:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలను కొన్ని విభాగాలు ఆశించినంతగా చెప్పుకోలేక పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. వెంటనే అన్ని శాఖలు తాము చేపట్టిన కార్యక్రమాలకు తగినంత ప్రచారం కల్పించాలని సూచించారు. సంబంధిత ఉన్నతాధికారులు ఆ బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. మీడియా, డిజిటల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తాము చేసిన మంచి పనులు చెప్పుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ స్థాయిల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ను నమోదు చేయాలని, గ్రామాల్లో వచ్చిన సమస్యలను కూడా ఆయా శాఖలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, చేసినశంకుస్థాపనలు, ఆస్తుల వివరాలన్నీ నమోదు చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 16 నుంచి జూన్ 12 వరకు చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. 9రోజుల పాటు రాష్ట్రమంతటా జరిగిన కార్యక్రమాలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా చేపట్టిన కార్యక్రమాలు, వాటి ద్వారా వచ్చిన ఫలితాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా అన్ని విభాగాలు తాము జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు చేపట్టిన కార్యక్రమాల వివరాల నివేదికలను సమర్పించాయి. 99 రోజుల యాక్షన్ ప్లాన్లో చురుగ్గా పాల్గొన్న విభాగాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు.



## ఐవీఎఫ్ లో పిండాలు
# తారుమారు..?!




- మా జీవితాలు నాశనమయ్యాయి
గురుగ్రామ్ దంపతుల ఆవేదన

**గురుగ్రామ్,జూన్,15:** గురుగ్రామ్కు చెందిన ఓజంట జీవితంలో ఐవీఎఫ్ (ఇన్-విట్రో ఫెర్టిలైజేషన్) చికిత్స తీరని విషాదాన్ని మిగిల్చింది. ఆసుపత్రి నిర్లక్ష్యం కారణంగా పిండాలు తారుమారు కావడంతో,తమకు పుట్టిన కవలలు తమకు సంబంధించిన వారు కాదని తెలిసి ఆ కుటుంబం తీవ్రదిగ్భ్రాంతికి గురైంది. తమ అసలు పిల్లలుఎక్కడ ఉన్నారో తెలియక, న్యాయం కోసం మూడు నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా మని వారు కన్నీటిపర్యంతమయ్యారు. వివరాల్లోకి వెళితే, గురుగ్రామ్కు చెందిన రాహుల్ రాథోడ్, మీను రాథోడ్ దంపతులు గతేడాది ఓ ప్ర ముఖ ఐవీఎఫ్ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. అన్ని ప్రక్రియలు ముగిశాక, 2025 మే14న వారి పిండాలను మీను గర్భంలోకి ప్రవేశపెట్టా రు. ఈ ఏడాది జనవరిలో ఆమె ఇద్దరు ఆడపిల్లల కు జన్మనిచ్చారు.

## భారత అమ్ములపొదిలో మరో
# శక్తిమంతమైన అస్త్రం..

- లాంగ్ రేంజ్ క్రూయిజ్ క్షిపణి పరీక్ష సక్సెస్
- క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన డీఆర్డీఓ
- ఒడిశాలో అబ్దుల్ కలాం ద్వీపం నుంచి ప్రయోగం
- పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో క్షిపణి రూపకల్పన



**చాందీపూర్,జూన్,15:** భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ మరో కీలక మైలురాయిని అధిగమించింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అభి వృద్ధి చేసిన లాంగ్ రేంజ్ ల్యాండ్ అటాక్ క్రూయిజ్ క్షిపణిని సోమవారం విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అ బ్దుల్కలాం ద్వీపం నుంచి ఈ ఫ్లైట్- టెస్ట్ నిర్వహించారు. ఈ ప్రయోగం నిర్దేశించుకున్న అన్ని లక్ష్యా లను పూర్తిగా చేరుకుందని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. చాందీపూర్లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ ట్రాకింగ్ వ్యవస్థ ద్వారా క్షిపణి గమనాన్ని పర్యవే క్షించినట్లు పేర్కొంది. ఈ విజయం తో సుదూర ల క్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించే భారత సామర్థ్యం మరింత పెరిగినట్లయింది. రక్షణ కార్యదర్శి, డీఆర్డీఓ చైర్మన్ రాజేష్ కుమార్ సింగ్తో పాటు భారత నౌకాదళం, వాయు సేనకు చెందిన ఉన్నతాధికా రులు ఈ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన డీఆర్డీఓ బృందాన్ని, పరిశ్రమ భాగస్వా ముల ను రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అభినంది ంచారు.

## బ్రహ్మనాయుడికి మూడు రోజుల పోలీసు కస్టడీ...
### రంగారెడ్డి జిల్లా కోర్టు అనుమతి



**హైదరాబాద్,జూన్15:** హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ భూములు కాజేసే కుట్ర కేసులో అరెస్టయిన వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడికి మూడు రోజుల పోలీసు కస్టడీకి రంగారెడ్డి జిల్లా కోర్టు అనుమతించింది. గండిపేట సమీపంలో ప్రభుత్వ భూమిని కాజేసేందుకు నకిలీ జీవోలు సృష్టించారు. వీటి ఆధారంగా ఈ కేసులో అరెస్టయిన మరికొందరు నిందితులతో ఆర్థిక లావాదేవీలు నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. బొల్లా బ్రహ్మనాయుడి పాత్ర ఉన్నట్లు పక్కా ఆధారాలు సేకరించి అరెస్ట్ చేశారు. ఈ కేసులో మరిన్ని వివరాలు రాబట్టేందుకు ఆయన్ను కస్టడీకి ఇవ్వాలని కోరగా.. కోర్టు అనుమతించింది.

## ఇష్టం వచ్చినట్లు తెలంగాణపై
# మాట్లాడితే ఊరుకోం..

- పవన్ కళ్యాణ్ను ఆడిస్తున్న బీజేపీ
- బీజేపీ కుట్రలో పావుగా మారిన పవన్
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



**హైదరాబాద్,జూన్15:** పవన్ కళ్యాణ్ పదే పదే తెలంగాణను కించపరిచేలా మాట్లాడుతున్నారని, ఆయన వ్యాఖ్యల వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. రాజకీయాల్లో విచ్చలవిడిగా మాట్లాడటానికి ఇదేమీ సినిమా కాదని మహేష్ కుమార్ గౌడ్ హితవు పలికారు. ఈ మేరకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంపై, కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలపై కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కళ్యాణ్ స్వతహాగా మాట్లాడడం లేదన్నారు. కేంద్రంలోని మోడీ, ఇతర బీజేపీ నేతలు కించపరిచేలా స్క్రిప్ట్ ఇస్తే, దాని ప్రకారం పవన్ మాట్లాడుతున్నారు. ఆయన పూర్తిగా బీజేపీ ఆడించే తోలుబొమ్మలా మారిపోయారని దుయ్యబట్టారు. తెలంగాణ ఆవిర్భావాన్ని, రాష్ట్ర విభజనను పవన్ కళ్యాణ్ వ్యతిరేకిస్తూ మాట్లాడటం కొత్తేమీ కాదని, గతంలోనూ మోడీతో సహా బీజేపీ నేతలు ఇదే తర హాలో తెలంగాణను అవమానించారని గుర్తుచేశారు. ఎంతో మంది యువకులు ప్రాణత్యాగం చేస్తే, తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని సాకారం చేశారని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారు? ఏ సినిమాలో నటిస్తున్నారు? అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడమంటే సినిమాల్లో డైలాగులు చెప్పినంత సులువు కాదని.. నెహ్రూ, గాంధీ కుటుంబాల త్యాగాల చరిత్రను పవన్ శ్రద్ధగా చదువుకుంటే మంచిదని హితవు పలికారు.

## టీఎంసీ రెబల్స్కు మొదట
# 'నో' చెప్పి..
### మాటమార్చిన ఎన్సీపీఐ నేత

టీఎంసీ తిరుగుబాటు ఎంపీల విలీనానికి ఎన్సీపీఐ నేత శంతను డే అంగీకారం



**చెన్నై,జూన్,15:** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) రెబల్ ఎంపీల విలీనం విషయంలో నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్సీపీఐ) నేత శంతను డే తన ని ర్ణయాన్ని మార్చుకున్నారు. తొలుత ఈ విలీనాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన, తాజాగా 20 మంది టీఎంసీ రెబెల్ ఎంపీలనుతమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో టీఎం సీలో నెలకొన్న అంతర్గత సంక్షోభం మరో మలుపు తిరిగింది. కాకోలి ఘోష్ దస్తీదార్ నేతృత్వంలోని 20 మంది ఎంపీలు, తమను ఎన్సీపీఐలో విలీనంచేయాలని కోరుతూలోక్సభ స్పీకర్ ఓంబిర్లాకు ఇప్పటికే నోటీసు అందజేశారు. చట్టసభల్లో తమకు ప్రత్యేకంగా సీట్లు కేటాయిం చాలని, ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు ఇస్తామని వారు స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంనుంచి మినహాయింపు పొందేందుకు, పార్టీలోని మూడింట రెండొ ంతుల మంది సభ్యులు వేరే పార్టీలో విలీనం కావొచ్చన్న నిబంధనను వారుఈ సందర్భంగా వినియోగించుకోవాలని భావిస్తున్నారు.ఈ పరిణామాలపై తొలుతశంతనుడే తీవ్రంగా స్పందించారు.

## కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు
# అభిజీత్ దీప్కేపై దాడి...



- నీట్ లీక్, నిరుద్యోగంపై నిరసన తెలుపుతుండగా ఘటన
- కేంద్ర మంత్రి రాజీనామా డిమాండ్తో ఆందోళన
- అభిజీత్పై మూకదాడికి సంబంధించిన వీడియోలు వైరల్
- యువతలో ఈ పార్టీకి ఆన్లైన్లో భారీ మద్దతు

### 'కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై జైపూర్లో దాడి

**జైపూర్,జూన్,15:** యువతలో ఆన్లైన్లో సంచలనంగా మారిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై దాడి జరిగింది. రాజస్థాన్ రాజధాని జైపూర్లో సోమవారం ఓ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయనపై కొందరు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఒక్కసారిగా చెంపపై కొట్టడంతో దీప్కే ఆత్మరక్షణ కోసం ప్రయత్నించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర కలకలం రేగింది. నీట్ పేపర్ లీక్, దేశంలో నిరుద్యోగం,విద్యా వ్యవస్థలోని లోపాలపై సీజేపీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయి.

ఇందులోభాగంగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జైపూర్లోని షహీద్ స్మారక్ వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. ఈనిరసన కార్యక్రమం జరుగుతుండగానే అభిజీత్ దీప్కేపై ఈదాడి జరిగింది. ఆందోళన చేస్తున్న అభిజీత్ను ఓ గుంపు అడ్డుకుని దాడికి పాల్పడింది. దాంతో,అభిజీత్ పై దాడికి పాల్పడిన వారినిపట్టుకుని కాక్రోచ్ జనతాపార్టీ కార్యకర్తలు చితకబాదారు. కొందరుయువతను 'బొద్దింకలు' అంటూ సీజేఐ చేసిన ఓవివాదాస్పద వ్యాఖ్యకు వ్యంగ్యాస్త్రంగా, అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో చదువుతున్న 30ఏళ్ల అభిజీత్ దీప్కే మే నెలలో 'కాక్రోచ్ జనతా పార్టీ'ని ప్రారంభించారు. అనతికాలంలోనే ఈ ఉద్యమం యువతను ఆకట్టు కునిఆన్లైన్లో వైరల్గా మారింది. గతంలో ఢిల్లీ,పుణె నగరాల్లో నిరస నలు చేపట్టిన ఈబృందం, జైపూర్లోనూ ఆందోళనకు పిలుపునిచ్చింది. అయితే,క్షేత్రస్థాయిలో నిరసన తెలుపుతుండగా ఆయనపై దాడి జరగడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



## దేశ ప్రగతికి అంకితభావంతో
# పనిచేస్తున్నారు..
### కిషన్రెడ్డిపై మోదీ ప్రశంసలు

- కిషన్రెడ్డి జన్మదినం సందర్భంగా మోదీ శుభాకాంక్షలు..

**హైదరాబాద్,జూన్, 15:** కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడిగా ఆయన్ను అభివర్ణించారు. బొగ్గు, గనుల రంగాల బలోపేతానికి కిషన్రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. సోమవారం 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదీ.. కిషన్రెడ్డి కష్టపడి పనిచేసే నాయకుడని పేర్కొన్నారు. సంస్కరణలు, విధానపరమైన చర్యల ద్వారా బొగ్గు, గనుల రంగాల్లో మార్పు తీసుకురావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని కొనియాడారు. కిషన్రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కేంద్రహోంమంత్రి అమిత్షా సైతం కిషన్రెడ్డికి శుభాకాంక్షలుతెలిపారు. దేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దాలన్న మోదీ లక్ష్యాన్ని సాకారం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

# ఏజెన్సీ ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి...' ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్



**నమస్తే భారత్:** భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)భద్రాచలం, జూన్ 15: సుదూర ఆదివాసీ గిరిజన గ్రామాల నుంచి గిరిజన దర్బార్‌కు వచ్చిన ప్రజల సమస్యలను అధికారులు సత్వరంగా పరిష్కరించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ఆదేశించారు. సోమవారం భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారిక పనుల నిమిత్తం అందుబాటులో లేకపోవడంతో ఆయన తరపున డేవిడ్ రాజ్ గిరిజనుల వినతులను స్వీకరించారు. వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజనులు దర్బార్‌కు హాజరయ్యారు. వారి సమస్యలను ఓపికగా విని సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. దూర ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలని పేర్కొన్నారు. గిరిజనుల జీవనోపాధి అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. దర్బార్‌లో సమర్పించిన ప్రతి అర్జీని ప్రాధాన్యతతో పరిశీలించాలన్నారు. ఈ సందర్భంగా గిరిజనులు అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పోడు భూముల పట్టాలలో పేర్ల మార్పు కోసం పలువురు దరఖాస్తులు సమర్పించారు. రైతుబంధు రుణాలు మంజూరు చేయాలని కొందరు కోరారు. వ్యక్తిగత సమస్యలు, కుటుంబ అవసరాలకు సంబంధించిన వినతులు కూడా వచ్చాయి. భూ వివాదాల పరిష్కారం కోసం అనేక అర్జీలు అందాయి. సాగు భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. బోర్లు, మోటార్ల ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. మారుమూల గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని అర్జీలు సమర్పించారు. కొత్తగా మత్స్యకార సహకార సంఘాలు ఏర్పాటు చేసుకునేందుకు సహకరించాలని కోరారు. చేపల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందించాలని పలువురు అభ్యర్థించారు. వైద్య చికిత్సల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు శిక్షణలు ఇవ్వాలని యువత విజ్ఞప్తి చేశారు. గిరిజన యువకులు, మహిళలకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చిన్న వ్యాపారాల కోసం రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రత్యేక సహాయం అందించాలని అర్జీలు వచ్చాయి. కుటుంబ పోషణ కోసం డైలీ వేజ్ వర్కర్లుగా అవకాశాలు కల్పించాలని కొందరు కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించాలని తల్లిదండ్రులు కోరారు. విద్యా అవకాశాలు విస్తరించాలని అర్జీలు సమర్పించారు. సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలు గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ లేని ప్రాంతాల్లో సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని కోరారు. తమ వ్యవసాయ భూముల్లో బోర్లు తవ్వించుకునేందుకు అనుమతులు ఇవ్వాలని రైతులు అభ్యర్థించారు. సాగునీటి వసతులు కల్పించాలని కోరారు. వ్యవసాయాభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దర్బార్‌లో అందిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని డేవిడ్ రాజ్ తెలిపారు. ప్రత్యేక రిజిస్టర్‌లో సమస్యల వివరాలను నమోదు చేస్తున్నట్లు చెప్పారు. అర్హులైన లబ్ధిదారులకు విడతల వారీగా సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖలు సమీక్ష నిర్వహిస్తాయని తెలిపారు. సమస్యల పరిష్కారానికి శాఖల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు. గిరిజన సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. దూర ప్రాంత గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. ప్రజల సమస్యలను



పరిష్కరించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం సహించబోమన్నారు. గిరిజనులకు అందుబాటులో ఉన్న అన్ని సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీ ఆనంద్ కుమార్, ఏటీడీఓ/పీసా అధికారి అశోక్, ఏవో సున్నం రాంబాబు, కొండరెడ్ల అధికారి గన్యా, ఏపీఓ పవర్ వేణు, ఏడీఎంహెచ్‌వో సైదులు, హౌసింగ్ ఏఈ హేమంత్, జేడీఎం హరికృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ రవితేజ, మేనేజర్ ఆదినారాయణ, హెచ్‌ఈఓ లింగా నాయక్, ఐసీడీఎస్ సూపర్వైజర్ చంద్రకళతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ప్రజలకు సత్వర సేవలందించడమే లక్ష్యం -- జిల్లా కలెక్టర్ అంకిత్



**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో** (మూర్తి) ఐ డి ఓ సి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్ఓ పద్మావతితో కలిసి ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, మౌలిక సదుపాయాలు, రెవెన్యూ మరియు ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజలకు సత్వర, పారదర్శక సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల సమస్యలను కేవలం నమోదు చేయడం కాకుండా, వాటి పరిష్కారానికి నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే సమస్యల పరిష్కారం వేగవంతమవుతుందని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేదా నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. వెంటనే పరిష్కరించగల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పించడం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని అన్నారు . ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు వారి సమస్యలకు సత్వర పరిష్కారం అందించడం లక్ష్యమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజావాణిలో అందిన కొన్ని వినతులు: టేకులపల్లి మండలం మొక్కంపాడు తండాకు చెందిన భూక్య సుమన్ తాను జన్మతః దివ్యాంగుడినని, అద్దె ఇంటిలో నివసిస్తూ జీవనం సాగించడం కష్టతరంగా మారిందని, ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దరఖాస్తును పరిశీలించిన జిల్లా



కలెక్టర్ తదుపరి చర్యల కోసం గృహ నిర్మాణ శాఖ పీడీకి ఎండార్స్ చేశారు. మణుగూరు మండలం కొండాయిగూడెం గ్రామానికి చెందిన బట్ట కృష్ణవేణి తన కుమార్తె దివ్యశ్రీ ఆరో తరగతి ప్రవేశం కోసం గురుకుల ప్రవేశ పరీక్ష రాసినప్పటికీ సీటు రాలేదని, తమ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, ప్రైవేట్ పాఠశాలలో చదివించే స్థోమత లేదని పేర్కొంటూ గురుకుల పాఠశాలలో సీటు మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. దీనిపై తగు చర్యల కోసం ఆర్‌సీఓ, సోషల్ వెల్ఫేర్‌కు ఎండార్స్ చేశారు. సుజాతనగర్ మండలం చిమ్న తండా గ్రామానికి చెందిన భూక్య సేవ తన తండ్రి 2010లో మరణించారని, మరణ ధ్రువీకరణ పత్రం కోసం పలుమార్లు మీ సేవలో దరఖాస్తు చేసినప్పటికీ తిరస్కరణకు గురవుతోందని తెలిపారు. ఈ కారణంగా తన తండ్రి పేరిట ఉన్న భూమిని తన పేరుపై మార్చుకోలేకపోతున్నానని, సమస్య పరిష్కరించి మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం సుజాతనగర్ తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు. ములకలపల్లి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన స్వప్న తనకు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉ ందని, పూర్తిగా వర్షాధార సాగుపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నానని, బోరు మరియు విద్యుత్ సదుపాయం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ తదుపరి చర్యల కోసం ఐటీడీఏ పీవోకు ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం ధనియాలపాడు గ్రామ పరిధిలోని బాలాజీ తండాకు చెందిన భానోత్ అనూష తనకు సంబంధించిన రెండు వేర్వేరు భూముల భూభారతి రిజిస్ట్రేషన్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యల కోసం సంబంధిత ధరణి అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి:

## - టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి





**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో** (మూర్తి)పినపాక మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. పినపాక ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో మరియు ఎంపీవోలకు వినతిపత్రాలు సమర్పించారు.
ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నంబర్ 6 లేదా జీవో నంబర్ 60 ప్రకారం కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వేతనాలను వెంటనే అమలు చేయాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు గ్రామాల పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామాలను శుభ్రంగా ఉంచడంలో వారి పాత్ర ఎంతో కీలకమని అన్నారు. అయినప్పటికీ వారికి తగిన వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక ప్రాంతాల్లో నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించే విధానం అమలు చేయాలని కోరారు. కార్మికులు కుటుంబాలను పోషించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వేతనాల ఆలస్యం వల్ల అప్పుల పాలవుతున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,732 గ్రామపంచాయతీలలో సుమారు 54,200 మంది ఆన్‌లైన్‌లో నమోదైన కార్మికులు పనిచేస్తున్నారని వివరించారు. వీరితో పాటు మరో 6,000 మంది నమోదు కాని కార్మికులు కూడా సేవలందిస్తున్నారని తెలిపారు. వీరందరూ గ్రామాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలులో ఉన్న 73 షెడ్యూల్ జీవోలను రద్దు చేస్తూ ప్రభుత్వం మూడు జోన్ల విధానాన్ని అమలు చేసిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వేతనాల పెంపుదలను ప్రకటించారని చెప్పారు. అనంతరం జీవో నంబర్ 6ను విడుదల చేసి గెజిట్‌లో ప్రచురించారని తెలిపారు. అయితే ప్రకటించిన వేతనాల పెంపుదల గ్రామపంచాయతీ కార్మికులకు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. గ్రామపంచాయతీ వర్కర్లను కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులుగా గుర్తించి జీవో నంబర్ 6 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. గ్రామాల్లో జనాభా గణనీయంగా పెరుగుతోందని తెలిపారు. అయితే కార్మికుల సంఖ్య మాత్రం పెరగడం లేదని అన్నారు. దీనివల్ల ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులపై అదనపు పనిభారం పడుతోందని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. తద్వారా పని భారం తగ్గి సేవల నాణ్యత మెరుగుపడుతుందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు ఎండా వానా తేడా లేకుండా ప్రజలకు సేవలందిస్తున్నారని కొనియాడారు. కరోనా కాలంలో కూడా ప్రాణాలకు తెగించి పనిచేశారని గుర్తు చేశారు. అలాంటి కార్మికులకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ధర్నా అనంతరం ఎంపీడీవో, ఎంపీవోలకు వినతిపత్రం అందజేశామని తెలిపారు. తమ




పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు చెప్పారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు భరోసా ఇచ్చారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొమరం లక్ష్మయ్య, పి. సారయ్య, నామా వెంకన్న, మేకల మౌనిక, వల్లెపు సంపత్, ఊడుగుల వెంకటేష్, కోరం సమ్మయ్య, సాధనపల్లి రమేష్, తోకల నరసయ్య, గుంటక రామారావు, కొమరం వెంకటనారాయణ, పూణేం మధు, బుడుగుల శ్రీను, పి. నాగరాజు, రామకృష్ణ, నవాతు రాము, దుర్గం పీరయ్య, సమ్మయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# వైద్య రత్న డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డికి ఘన పదవీ విరమణ సన్మానం

## - ప్రజల గుండెల్లో నిలిచిన వైద్యరత్నం... ఘనంగా వీడ్కోలు




**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**?భద్రాచలం, జూన్ 15: భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో సుదీర్ఘకాలం పాటు విశేష వైద్య సేవలను అందించి, ప్రజల గుండెల్లో అపారమైన అభిమానాన్ని సంపాదించుకున్న డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం రాఘవనిలయం భద్రాచలంలో అత్యంత ఘనంగా జరిగింది. భద్రాచలం రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ?ఈ సన్మాన మహోత్సవంలో పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మిత్రులు ఆయన కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ కోటిరెడ్డి సేవలను కొనియాడారు. వైద్య రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలు, ఆయనకున్న నిరాడంబర వ్యక్తిత్వం రోగుల పట్ల ఆయన చూపిన అంకితభావాన్ని వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సోదరులు మాట్లాడుతూ... "ఏజెన్సీ ప్రాంతమైన, గిరిజనులు, పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించే ఈ భద్రాచలంలో, నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు డాక్టర్ కోటిరెడ్డి గారు గత 12 సంవత్సరాలుగా వేలాది మంది రోగులకు నాణ్యమైన వైద్యం అందించి ప్రజల గుబడెల్లో నిలిచారు. ఈ ఘనత ఒక్క డాక్టర్ కోటిరెడ్డి గారికే దక్కుతుంది" అని కొనియాడారు. ఇంతటి మంచి పేరు తెచ్చిన కోటిరెడ్డి తల్లిదండ్రులకు వక్తలు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు .అనంతరం డాక్టర్ కోటిరెడ్డి దంపతులను గజమాలతో, శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులందరూ ఆయన పదవీ విరమణ జీవితం సుఖసంతోషాలతో, ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని ఆ రామచంద్ర



మహాప్రభువును ఆకాంక్షిస్తూ ప్రార్థించారు. ఈ కార్యక్రమం భద్రాచలం రెడ్డి భవన్ కన్వీనర్ మందపాటి సుధాకర్ రెడ్డి, ఈసీ మెంబర్ బోగాల శ్రీనివాస్ రెడ్డి, ఆడిట్ మెంబర్ జి.వి. రమణా రెడ్డి, సభ్యులు క్వెస్ట్ రాజా రెడ్డి, మారం వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ?పాల్గొన్న రెడ్డి ప్రముఖులు బూసిరెడ్డి శంకర్ రెడ్డి, గాదె మాధవ రెడ్డి, బిలిపెల్లి రంగారెడ్డి, మోర్తాల సిద్ధారెడ్డి, రామకృష్ణ రెడ్డి, సిపిఎం పార్టీ బాల నర్సారెడ్డి, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ రామిరెడ్డి, అన్నెం కోటి రెడ్డి, సూర్య హాస్పటల్ జయచంద్రా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చైతన్య రెడ్డి,బి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి? పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏరియా హాస్పిటల్ సుపెరిడెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ నరసింహ రెడ్డి, డాక్టర్ శేషారెడ్డి, డాక్టర్ యుగంధర్ రెడ్డి, డాక్టర్ సుకృత, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ పవన్ రెడ్డి, గీతా పావని, , డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ సాయి తేజ్ రెడ్డి దంపతులు మరియు రెడ్డి నియోజకవర్గ సోదర సోదరీమణులు దంపతులతో సహా పాల్గొని కోటిరెడ్డికి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంపాదకీయం

## సహజవాయువు కోసం ఉద్యమించాల్సిందే..!

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఇంధనం, గ్యాస్ సమస్యలు తీవ్రం అవుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ సమస్య తీవ్రత పెరుగుతోంది. ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. ట్రంప్ బెదరింపులు, హుంకరింపులతో సమస్య మరింత జటిలం అవుతోంది. ఇరాన్ కూడా తగ్గేది లేదన్నట్లుగా పోరాడుతోంది. అమెరికా యుద్ధ విమానాలను కూల్చేస్తోంది. 48 గంటల గడువు ముగిసిన వేళ, నియంత ట్రంప్ ఏ దుర్మార్గాలకు ఒడిగడతాడో తెలియడం లేదు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రం తీవ్ర గ్యాస్ కొరతను ఎదుర్కొంటోంది. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులు హోటల్ నిర్వాహకులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని తినుబండారాల ధరలు పెరుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచు తుందన్న ప్రచారం కూడా సాగుతోంది. అదే జరిగితే నిత్యావసరాల ధరలు మిన్నంటే ప్రమాదం వుంది. మరోవైపు సహజవాయువు కేటాయింపులు లేక రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలు మూతబడిన దుస్థితి ఏర్పడింది. ఫలితంగా అధిక రేటుకు డిస్కంలు విద్యుత్ కొనాల్సివస్తోంది. ఈ క్రమంలో దేశీయంగా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్యాస్ కొరతతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. హోటల్ పరిశ్రమ కుదేలవుతోంది. కట్టెల పొయ్యి లతో కొన్నిచోట్ల నెట్టుకు వస్తున్నారు. విద్యుత్ స్టవ్‌ల ఉత్పత్తి పెరిగింది. అయితే తగినంత విద్యుత్ సరఫరా కూడా కష్టంగానే ఉంది. ఎండా కాలం కావడంతో అడపాదడపా కరెంట్ కష్టాలు మొదలు అయ్యాయి. ఈ క్రమంలో కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే చమురు, సహజ వాయువు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక్కడి సహజవాయువును గృహ, హోటల్ అవసరాలకు మళ్లించాలి. అప్పుడు డిమాండ్‌లో కనీసం 50శాతం అయినా అధిగమించగలం. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఉభయ తెలుగు రాష్ట్రాల హక్కు. ఇక్కడి వనరులు వీరికే దక్కాలి. ఈ సహజవాయువులో కనీసం సగం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలని సిపిఎం అధ్వర్యంలో వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, సంస్థలకు చెందినవారు డిమాండ్ చేస్తున్నారు. వీరి డిమాండ్ కూడా న్యాయంగా ఉన్నదే. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే డిమాండ్‌తో జనవిజ్ఞాన వేదికవంటి వివిధ సంస్థలు అనేక రూపాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాయి. అయితే ఆ తరువాత ఉమ్మడి రాష్ట్ర విభజన కోరుతూ ఆందోళనలు, ఇతరేతర కారణాలతో అది వెనక్కు వెళ్లింది. ఈ గ్యాస్ వల్ల ఎపి ఆర్థిక వ్యస్థ కూడా బలపడుతుంది. ప్రజల సమస్యలు తీరుతాయి. దీనిపై చంద్రబాబు పట్టుబట్టాల్సిన తరుణం ఇది. అయితే కార్పోరేట్ దిగ్గజాల చేతిలో ఉన్న ఈ వ్యవహారం విషయంలో చంద్రబాబు అంత తొందరగా నోరువిప్పుతారని అనుకోరాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడ రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెట్టాలి. ఇక్కడ లభించే గ్యాస్ ఇక్కడి ప్రజలకు సరఫరా చేస్తే... రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడగలదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం సమకూరుతుంది. ఈ విషయంలో స్థానిక ప్రజలే ఉద్యమాలు చేపట్టాల్సి ఉంది. బ్లో అవుట్‌లతో బాధలు పడుతున్న ప్రజలు, గ్యాస్ వల్ల లాభాలు కూడా పొందాలి. మన గ్యాస్ మనకే అని ఉద్యమించాలి. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన కృష్ణా-గోదావరి డి6 బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును రోజుకు 21 వేల టన్నులు ఉత్పత్తి అవుతోందని అంచనా. రిలయన్స్ కంపెనీ పైపులైన్లు ద్వారా ఇక్కడ నుండి మహారాష్ట్ర, గుజరాత్‌కు గ్యాస్ సరఫరా చేసుకుని అక్కడ పరిశ్రమలు, ఇతర అవసరాలకు విక్రయించి వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో వంట గ్యాస్ వినియోగం రోజుకు నాలుగు వేల టన్నులు. ఆయిల్ డ్రిల్లింగ్, ఇతర కార్యకలాపాలతో నిత్య కాలుష్యమేగాక బ్లో అవుట్‌లు, ఇతర ప్రమాదాల్లో రాష్ట్రం విలువైన ప్రాణాలను కోల్పోతున్నది. అత్యంత విలువైన సహజ వనరులను రాష్ట్రం కోల్పోతోంది. కనుక నష్టాలు రాష్ట్రానికి, లాభాలు రిలయన్స్‌కు చెందడం సరికాదు. ఇక్కడి సహజవాయువును కనీసం 50శాతం ఇక్కడి ప్రాంత ప్రజలకు కేటాయించిన తరవాతనే మిగతాది తరలించడం న్యాయం. మన తీరంలోఉత్పత్తి అయ్యే గ్యాస్ రాష్ట్రానికి కేటాయిస్తే కరెంటు కష్టాలు కూడా తగ్గుతాయి. కాబట్టి రాష్ట్రంలో లభించే ప్రకృతి వనరులను సరిగా వినియోగించు కుంటే ఇలాంటి ఇబ్బందులు రావు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో మన వాటా మనకు వస్తే రూ.950 ఉన్న సిలిండర్ ధర రూ.300- 350కు, యూనిట్ కరెంటు రూపాయికి వచ్చే అవకాశం ఏర్పడుతుంది. పిఎన్‌జి ఇంకా తక్కువ ధరకే లభిస్తుంది. చమురు, సహజ వాయువు జాతీయ సంపద కనుక రాష్ట్రానికి ఇవ్వాల్సిన న్యాయమైన వాటా ఇచ్చి మిగిలినది ఇతర రాష్ట్రాలకు తీసుకెళితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. మన సహజ వనరులను రిలయన్స్‌కు అప్పగించి, మనం ఇబ్బంది పడటం అన్యాయం. కెజి బేసిన్‌లో చట్టబద్ధంగా రావాల్సిన చమురు, సహజవాయువు వాటాను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అవసరమైతే అసెంబ్లీ తీర్మానించాలి. ఈ విషయంలో అఖిలపక్షంలో చర్చించాలి. గతంలోకి వెళితే కృష్ణా-గోదావరి డి6 బేసిన్ ను రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు 20 ఏళ్ల క్రితం అప్పుడున్న ప్రభుత్వాలు చట్టవిరుద్ధంగా కేటాయించాయి. భూగర్భ నిక్షేపాలను కనుగొన్నపుడు లభించే ఉత్పత్తుల్లో ఆయా కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి వాటాగా సరఫరా చేసే చమురు, సహజవాయువులో 50 శాతాన్ని సంబంధిత రాష్ట్రాలకు కేటాయించాలని 12వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా ఈ విషయాన్ని గురించి పెట్రోలియం మంత్రిత్వ శాఖను నిలదీసింది. కనుక ఆంధ్రప్రదేశ సముద్ర తీరంలో ఉత్పత్తి అవుతున్న కృష్ణా-గోదావరి బేసిన్ సహజ వాయువులోసగం రాష్ట్ర అవసరాలకు కేటాయించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. దీనిని చంద్రబాబు లేవనెత్తడం మంచిది. కేంద్రంలో అధికారం పంచుకుంటున్న చంద్రబాబు ఈ విషయంలో ఇప్పటికైనా డిమాండ్ ముందుకు తీసుకుని రావాలి. రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఎలాగూ ఇవ్వడం లేదు. విభజన సమస్యలు అలాగే ఉన్నాయి. అయితే చంద్రబాబు కోరిన వెంటనే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి.

# పినపాక డిప్యూటీ తహసీల్దారుగా డాక్టర్ ఆప్కా రమేష్

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**పినపాక మండల డిప్యూటీ తహసీల్దారుగా డాక్టర్ ఆప్కా రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇప్పటివరకు ఆయన పినపాక మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు. ఉద్యోగ పదోన్నతిలో భాగంగా ఆయనకు డిప్యూటీ తహసీల్దార్ హోదా లభించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.పదోన్నతి పొందిన అనంతరం పినపాకలోనే ఆయనకు పోస్టింగ్ కేటాయించారు. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రమేష్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన కాలంలో ప్రజలకు అందుబాటులో ఉండేవారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపేవారు.రెవెన్యూ సంబంధిత అంశాలను వేగంగా పరిష్కరించడంలో ఆయనకు మంచి గుర్తింపు ఉంది.పలువురు రైతులు, ప్రజాప్రతినిధులు ఆయన సేవలను ప్రశంసించారు. ప్రభుత్వ పథకాల అమలులోనూ ఆయన చురుకైన పాత్ర పోషించారు. అధికారిగా క్రమశిక్షణతో విధులు నిర్వహించారని సహోద్యోగులు చెబుతున్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.మండలంలోని పలు గ్రామాల ప్రజలకు ఆయన సుపరిచితుడు.అవసర సమయంలో ప్రజలకు వెంటనే స్పందించేవారని స్థానికులు పేర్కొంటున్నారు. రెవెన్యూ పరిపాలనలో ఆయనకు మంచి అనుభవం ఉంది. పదోన్నతి ద్వారా ఆయన సేవలకు గుర్తింపు లభించినట్లయింది. పినపాకలోనే పోస్టింగ్ రావడం ప్రజలకు మరింత ఆనందాన్ని కలిగించింది.కొత్త బాధ్యతల్లో కూడా సమర్థవంతంగా పనిచేస్తారని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తారని మండల వాసులు భావిస్తున్నారు.రెవెన్యూ శాఖ అభివృద్ధికి ఆయన కృషి కొనసాగుతుందని అంటున్నారు. అధికారుల మధ్య ఆయనకు మంచి పేరు ఉంది.ప్రజల సమస్యలను సానుభూతితో వినే అధికారిగా గుర్తింపు పొందారు.పినపాక మండల అభివృద్ధికి ఆయన



సహకారం కొనసాగుతుందని స్థానిక నాయకులు తెలిపారు.పదోన్నతి పొందిన సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు. స్నేహితులు, సహోద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలు కూడా ఆయన విజయాన్ని స్వాగతించారు.ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని కోరుతు న్నారు.డిప్యూటీ తహసీల్దారుగా ఆయన కొత్త బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నారు .డాక్టర్ ఆప్కా రమేష్ పదోన్నతి పినపాక మండలానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

# వీరాపురం ఇసుక రీచ్ వివాదాన్ని పరిష్కరించి రెండు గిరిజన సొసైటీలకు సమన్యాయం చేయాలి

**- జిల్లా కలెక్టర్‌ను కలిసిన తుడుం దెబ్బ నాయకులు**

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వీరాపురం ఇసుక రీచ్‌కు సంబంధించి రెండు గిరిజన సహకార సంఘాల మధ్య కొనసాగుతున్న వివాదాన్ని పరిష్కరించి, ప్రభుత్వం ఆమోదించిన ఇసుక క్వాంటిటీని సమన్యాయ పద్ధతిలో పంపిణీ చేయాలని కోరుతూ తుడుం దెబ్బరాష్ట్ర ఉపాధ్యక్షుడు అలెం కోటి తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తి రాజుఆదివాసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ వాసం రామకృష్ణ దొర ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వీరాపురం ఇసుక రీచ్ విషయంలో రెండు గిరిజన సహకార సంఘాలు తమ హక్కులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా అన్ని పక్షాలను పిలిచి నిష్పాక్షికంగా విచారణ నిర్వహించాలని కోరారు. గిరిజన మహిళల జీవనోపాధి, గ్రామాల సామాజిక ఐక్యత మరియు శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, ఇప్పటికే ఆమోదించబడిన ఇసుక క్వాంటిటీ విషయంలో గిరిజనుల మధ్య విభేదాలు మరింత పెరగకుండా, రెండు సంఘాలకు సముచిత న్యాయం జరిగే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. రెండు సొసైటీలకు సమాన అవకాశం కల్పించి, పారదర్శకంగా విచారణ జరిపి న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మరోసారి స్పష్టం చేస్తూ, కొంతమంది వ్యక్తులు తమ స్వప్రయోజనాల కోసం ఆదివాసుల మధ్య చిచ్చుపెట్టి విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేయడం బాధాకరమన్నారు. గిరిజన సమాజాన్ని రెండు వర్గాలుగా విడదీసి గొడవలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టే చర్యలను తీవ్రంగా ఖండించారు. ఆదివాసుల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధంగా వ్యవహరించే వారు వెంటనే తమ చర్యలను విరమించుకోవాలని



హెచ్చరించారు. గిరిజన సమాజం శాంతి, సామరస్యం పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని, సమస్యలను చట్టబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. వీరాపురం ఇసుక రీచ్ అంశంలో ప్రభుత్వం జిల్లా యంత్రాంగం తక్షణ జోక్యం చేసుకొని, రెండు గిరిజన సొసైటీలకు సమన్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని గిరిజన నాయకులు కోరారు.

# జీడిమెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ల జోరు

- అద్భుత ఎస్సెస్సీ ఫలితాల ప్రభావంతో పెరుగుతున్న విద్యార్థుల చేరికలు
- 95.2 శాతం ఉత్తీర్ణత సాధించి మరోసారి సత్తా చాటిన పాఠశాల
- 14 మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు
- కొత్తగా చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ
- స్మార్ట్ క్లాసులు, వృత్తి విద్యా కోర్సులతో ఆకట్టుకుంటున్న పాఠశాల







**జీడిమెట్ల, జూన్ 15 ( నమస్తే భరత్ ):**వేసవి సెలవుల అనంతరం జీడిమెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పునఃప్రారంభమైంది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థుల ప్రవేశాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయిని యు. కళ్యాణి తెలిపారు. పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను ప్రధానోపాధ్యాయిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 2026 ఎస్సెస్సీ పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు 95.2 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమని అన్నారు. అంతేకాకుండా 14 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచారని పేర్కొన్నారు. ఈ అద్భుత ఫలితాల ప్రభావం ప్రస్తుత విద్యా సంవత్సరంలో అడ్మిషన్లపై కూడా కనిపిస్తోందని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై మరింత విశ్వాసం కనబరుస్తున్నారని ఆమె తెలిపారు.

విద్యార్థులకు ఆధునిక విద్యను అందించేందుకు పాఠశాలలో ప్రతి తరగతి గదిని స్మార్ట్ క్లాస్‌రూమ్‌గా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అలాగే విశాలమైన ఆట స్థలం, అన్ని సబ్జెక్టుల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని చెప్పారు. 9వ, 10వ తరగతి విద్యార్థుల కోసం వృత్తి విద్య (వొకేషనల్) కోర్సులు కూడా నిర్వహిస్తున్నామని, విద్యతో పాటు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలు, ఉత్తమ ఫలితాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను జీడిమెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయిని యు. కళ్యాణి కోరారు.

# నష్టాల ఊబిలోకి.. సింగరేణి"..!?




కొత్తగూడెం సింగరేణి : రాజకీయ పార్టీల జోక్యం కారణంగానే ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి నానాటికి తీసి కట్టు నాగంబుట్లన్న చందంగా తయారయిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సింగరేణి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో చతికిలా పడింది. అవకాశాలు ఏమాత్రం కనిపించడం లేదు. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే వచ్చే ఆర్థిక సంవత్సరం కూడ బొగ్గు సాధనలో సింగరేణి వెనుకంజ వేయడం తధ్యమని పలువురు అధికారులు స్పష్టం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం రాజకీయ పార్టీలకు అక్షయ పాత్రగా మారిన సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వాల ధన దాహానికి రోజు రోజుకు నష్టాలు ఊబిలో కూడుకుపో వటమే కాక రాబోయే కొన్నేళ్లలో దివాళా తీయడం ఖాయమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటిసారి యాజమా



**తిలాపాపం తలాపిడికెడు అన్న చందంగా మారిన వైనం ..!**
**నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించలేక చతికల పడ్డ తీరు..!**




న్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోలేకపోయిన సింగరేణి తన ఉనికి కోల్పోయే ప్రమాదం ఏర్పడింద న్న విమర్శలు వినిపిస్తున్నాయి. తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా ఎవరికి వారు సంస్థను అందినకాడికి దోచుకోవడం వల్ల నేడు ఈ పరిస్థితి ఏర్పడిందని కార్మిక సంఘాల నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సింగరేణిభారీ అవినీతితో నష్టాల అంచుల్లో సింగరేణి సంస్థ కొట్టుమిట్టాడుతోందన్న వ్యాఖ్యలు ఉన్నాయి. తొలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయంలో సీఎం పనిచేసిన కేసీఆర్ ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో 70 మిలియన్ టన్నుల బొగ్గు వెలికితీసిన సింగరేణి, ఈ ఏడాది 58 మిలియన్ టన్నులకే పరిమితమయ్యిందని సంస్థ అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఆర్థిక సంవత్సరం లక్ష్యాన్ని కూడ తగ్గించుకోవడం సంస్థ అధికారుల వైఫల్యంగా చూడొచ్చు... అయితే నిర్దేశించిన 76 మిలియన్ టన్నుల లక్ష్యం కంటే తక్కువగా కేవలం 58 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే వెలికితీయ డంతో ఈ ఏడాది అసలు లాభాలు వస్తాయా రావా అనే సందిగ్ధంలో సింగరేణి యాజమాన్యం పడింది. దీంతో ఎం చేయాలో అర్థం కాక సంస్థ యాజమాన్యం దిక్కులు చూస్తుం దని విమర్శలు వినిపిస్తున్నాయి.

కేసీఆర్ హయాంలో వెలుగులు విరజిమ్మిన సింగరేణి ఇప్పుడు పరిపాలన అస్తవ్యస్తం కావడం వల్లనే ఇలాఏర్పడిందని కార్మిక వర్గం, కార్మిక సంఘాల నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉండే కార్మిక సంఘాలు సంస్థ నష్టాలపై సరైన రీతిలో స్పందించక పోతే సింగరేణి సంస్థ గేట్లు శాశ్వతంగా మూసివేయడం ఖాయమని సింగరేణి ఉద్యోగులు అంటున్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో భారీ ఊరట

- ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పాత్రికేయుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ
- 2026-27 విద్యా సంవత్సరానికి జిల్లా విద్యాశాఖ ప్రత్యేక ఆదేశాలు
- మెడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలకు వర్తింపు
- అమలుపై మండల విద్యాశాఖ అధికారులకు డీఈవో ఆదేశాలు



PROCEEDINGS OF THE DIST EDUCATIONAL OFFICER MEDCHAL - MALKAJGIRI DIST.

Rc.No.1515/A6/2025 Dt: 15 .06.2026.

Sub: School Education- Medchal Malkajgiri District- Fees Concession to the Children of working journalists studying in private recognized schools in Medchal Malkajgiri District – Orders- Issued- Reg.

Ref: 1. Representation dated: 05.06.2026 of the President of Telangana Union of Working Journalists (TUWJ-IJU), Regd.No.H-9/2014, Medchal Malkajgiri District.
2. Representation dated: 09.06.2025 of the President of Telangana Union of Working Journalists (TUWJ), Regd.No.TUWJ 143, Medchal Malkajgiri District.
3. Representation dated: 12.06.2026 of the President of Telangana Working Journalists Federation (TWJF), Regd.No.H-2843, Medchal Malkajgiri District.

***

The attention of all the Mandal Educational Officers in the district are invited to all the representations in the reference cited, requested to provide 50% fee concession to the children of working journalists studying in private schools of Medchal Malkajgiri District.

Therefore, the management of private recognized schools of Medchal Malkajgiri District are requested to give fee concession to the maximum extent possible to the children of the working journalists studying in Medchal –Malkajgiri District for the academic year 2026-27.

The Mandal Educational Officers in the Medchal Malkajgiri District are requested to take action accordingly.

The receipt of these procedings should be acknowledged.

District Educational Officer,
Medchal – Malkajgiri Dist.

To
All the Mandal Educational Officers in the District.
Copy to all the Private recognized school managements in the District through the concerned Mandal Educational Officers.
Copy to the President of Telangana Union of Working Journalists (TUWJ-IJU), Telangana Union of Working Journalists (TUWJ) and Telangana Working Journalists Federation (TWJF), Medchal-Malkajgiri District

**కుత్బుల్లాపూర్, జూన్ 15 (నమస్తే భారత్ ):** మెడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు విద్యా పరంగా ఊరటనిచ్చే కీలక నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోని ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50 శాతం వరకు రాయితీ కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే), తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్--ఐజేయూ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ), తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా నాయకత్వాలు చేసిన వినతుల మేరకు జిల్లా విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లా విద్యాధికారి (డీఈవో) జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, మెడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని అన్ని ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాలు జర్నలిస్టుల పిల్లలకు సాధ్యమైనంత గరిష్ఠ స్థాయిలో ఫీజు రాయితీ అందించాలని సూచించారు. ఈ రాయితీ 2026--27 విద్యా సంవత్సరానికి వర్తించనుంది. అలాగే, జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈవోలు) ఈ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డీఈవో ఆదేశించారు. సంబంధిత ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు కూడా ఈ ఆదేశాల ప్రతులను పంపినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. జిల్లా జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, పాత్రికేయ కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తెలంగాణ రాష్ట్ర యువ కార్యకర్తల విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి

### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎన్ రాజు పిలుపు

**నమస్తే భారత్ షాద్ నగర్ జూన్15:** ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండగా పనిచేస్తూ సమ సమాజం నిర్మాణం కోసం శ్రామిక ప్రజల విముక్తి కోసం, కష్ట జీవుల హక్కుల కోసం పోరాడుతున్న సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యువ కార్యకర్తల విస్తృత సమావేశాలు 2026–జూన్ 16,17 తేదీలల్లో రంగారెడ్డి జిల్లా, కొత్తపేట్ బాబు జగ్జీవన్రావు భవన్ లో నిర్వహిస్తున్నామని దీనికి షాద్నగర్ ప్రాంతంలో ని ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వచ్చారు.షాద్ నగర్ పట్టణంలో సోమవారం రోజు యువ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించిన అనంతరం ఎన్ రాజు మాట్లాడుతూ అప్రజాస్వామిక పద్దతుల్లో రాజకీయాలు చేస్తున్న బిజెపి మాతాల మధ్యచిచ్చు రాజేస్తున్నది. కులాల మధ్య తగదాలు రేపుతున్నది. తన రాజకీయ లబ్ధికోసం అల్లర్లు సృష్టిస్తున్నది. ఇది ధర్మం కాదు. భారతదేశపు ప్రజాస్వామిక రాజ్యాంగ వ్యవస్థను నాశనం చేసి మన దేశంలో మతం పేరుతో ఒక నిరంకుశ పాలనను ముందుకు తెచ్చింది.కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు పన్నును 33 శాతం నుండి 25 శాతానికి తగ్గించింది. ఏ దేశంలోను ఇంత తక్కువ పన్నులు లేవు. ఈ విధానం కార్పోరేట్లకు స్వర్గం– సామాన్యులకు నరకంలా మారింది. అంతేగాక కొద్ది మంది శత కోటీశ్వరులకు పన్ను రాయితీ రూపంలో 55 లక్షల కోట్లు ముట్టచెప్పింది. సెస్స్,జి ఎస్ టి పేరుతో డిజిల్, పెట్రోల్, గ్యాస్ వంటి నిత్యవసర సరుకులపై అధిక భారాలు మోపుతున్నది. ఇలా కార్పోరేట్ల ప్రయోజనాల కోసం దేశానికి వెన్నెముక అయినా రైతాంగాన్ని బలిచేస్తున్నది. భగ్నమైన యువత స్వప్నాలు దిగజారుతున్నాయి. నిరుద్యోగ సంక్షోభం తీవ్రస్థాయికి చేరింది. భారత దేశాన్ని కొల్లగొడుతున్న బడా వ్యాపారులు ఆధాని, అంబానిలతో మోడి బంధం బలపడగా వేతనాల కుదింపుతో కార్మిక వర్గం ఆధునిక భానిసత్వంలో కురుకుపోయేల చేసింది. అంతులేని అవినీతి, విస్తరించిన మాఫియా వంటి సమస్యలు, ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ప్రజల పక్షాన దేశ ప్రయోజనాలకోసం పోరాడుతున్నది సిపిఐ(ఎం)అని, రంగారెడ్డి జిల్లా డిండి శివన్నగూడ ప్రాజెక్టు నిర్మాణానికి నిధుల కేటాయింపులతో పాటు విద్య వైద్యం రామోజీ ఫిలిం సిటీ సాహెబ్ నగర్ ఫ్యాబ్సిటీ కందుకూర్ తదితర ప్రాంతాల్లో ఇండ్ల స్థలాల కోసం చేవెళ్ల మంచాల షాద్నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం పోరాడుతున్నది అనాజ్పూర్ కప్పపాడు సీలింగ్ భూములు రంగాపూర్ పోడు భూములపై ప్రజల హక్కుల కోసం ఉద్యమిస్తున్నది సిపిఎం పార్టీ. గ్రీన్ ఫీల్డ్ రోడ్డు, త్రిబుల్ ఆర్ రోడ్డు, ఫార్మాసిటీ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని ఫ్యూచర్ సిటీలో రోడ్ల నిర్మాణం కోసం బలవంతపు భూసేకరణ ఆపాలని ఫార్మాసిటీ నిషేధిత జాబితాలో ఉన్న రైతుల పేర్లను ఆ జాబితా నుండి తొలగించాలని ప్రభుత్వ పోరంబోకు సీలింగ్ పోడు భూములు గతంలో రక్షిత కౌలుదారులు పోరాడే సాధించుకున్న భూముల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నది ఉపాధి హామీ పథకాన్ని నిర్వర్యం చేసే కొత్త చట్టాన్ని రద్దుచేసి పెండింగ్ బిల్లులో ఇవ్వాలని కోరడమే కాక అరోలైన వారందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని మహిళలపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలను ఖండిస్తూ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్నది సిపిఎం ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది ఎకరాల భూమిని కార్పొరేట్ కంపెనీలకు ఈ మధ్యకాలంలో కేటాయించిందని అభివృద్ధి పేరుతో రైతుల నుండి వందలాది ఎకరాల భూమిని బలవంతంగా తీసుకొని కార్పొరేట్లకు అప్పజెప్పాలని చూస్తున్నదని ప్రజా




వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సన్నదత లో భాగంగా రంగారెడ్డి జిల్లా కొత్తపేట బాబు జగ్జీవన్ రావ్ భవన్లో తెలంగాణ రాష్ట్ర యువ కార్యకర్తల విస్తృత సమావేశాలు నిర్వహిస్తున్నాం ఈ సమావేశాల్లో జయప్రదానికి కార్యకర్తలు యువ కులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ టౌన్ కార్యదర్శి శ్రీను నాయక్, కొత్తూరు మండల కార్యదర్శి బిసా .సాయిబాబు, నందిగామ మండల కార్యదర్శి కొంగరి నర్సింహులు, టౌన్ నాయకులు కే రాజు, ముఖిత్, ఎస్ఎఫ్ఐ నాయకులు,సి ఐ టి యూ సభ్యుడు విజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలప్పుడే నాకు రాజకీయాలు : పినపాక ఎమ్మెల్యే పాయం

### - ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీలో అన్ని పార్టీలు సమానమే..
### - అర్హులు అయితే చాలు అభివృద్ధి సంక్షేమమే నాకు ఎజెండా...
### - చింతల బయ్యారం లో పుష్కర ఘాట్ ఏర్పాట్లు.



**నమస్తే భారత్ భద్రాది కొత్తగూడెం బ్యూరో** (మూర్తి)ఎన్నికలప్పుడే రాజకీయాలని, అభివృద్ధి సంక్షేమ పథకాలు అందజేతలో జెండాలు చూడనని, అర్హతే ప్రామాణికంగా, పేదల అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా పనులు చేస్తున్నానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్లోని జీవిఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా 30 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, 23 మంది లబ్దిదారులకు రూ.10 లక్షలు విలువ చేసే సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు పంపిణీ ముందు జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పాయం మాట్లాడారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పక్షపాతం లేకుండా ఎంపిక చేయాలని పార్టీ నాయకులకు, సర్పంచ్లకు, అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత ప్రజలు అప్పగించిన భాద్యతలకనుగుణంగా నిజమైన అర్హులకు, పేదలకు పథకాలు అభివృద్ధి ఎజెండాగా పని చేయాలని, ఇక్కడ లబ్దిదారుడుది ఏ పార్టీ, ఏ జెండా అనేది చూడొద్దు అని సూచించారు. గ్రామ స్థాయిలో అర్హులైన వారిని కాదని ఎంపిక చేసినా, వారి వద్ద ఎలాంటి డబ్బులు వసూళ్ల కు పాల్పడినట్టు తేలితే, సొంత పార్టీ నాయకులు, ప్రజా



ప్రతినిధులు అని కూడా చూడనని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. లబ్దిదారులకు అన్యాయం జరిగితే నేరుగా తనను కలిసి, దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లు లో భాగంగా చింతలబయ్యారం ప్రముఖ శైవ క్షేత్రంలో పుష్కర ఘాట్ ఏర్పాటు కు అనుమతులు వచ్చాయని, కార్యక్రమానికి మంత్రులు రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఫోన్ లో ఆదేశించారు. మరి కొందరు పింఛన్, ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు ఇప్పించాలని వినతి పత్రాలు అందజేశారు.

**సీతంపేటలో రూ 16 లక్షలు తో సీసీ రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన...**

మండలంలోని సీతంపేట గ్రామ పంచాయతీలో రూ 16 లక్షలు



వెచ్చించ్చి ఎస్ సీ, బీసీ కాలనీల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంఖు స్థాపన చేశారు. గ్రామంలో పెండింగ్ ఉన్న రోడ్లు త్వరలో పూర్తి చేస్తామన్నారు. అనంతరం రూ 2.5 లక్షలతో రికన్స్ట్రక్షన్ చేసిన అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ పోటు సంకీర్త్, ఎంపీవో శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు గొడిశాల రామనాథం, గంగిరెడ్డి వెంకటరెడ్డి, దాట్ల రాజేష్, గంగిరెడ్డి శ్రీనివాస రెడ్డి, కంది విజయ్ భరత్, అచ్చ నవీన్, తోలెం అర్జున్, లాలయ్య, బి సాంబ, ఆరె నవీన్, కే వీరాస్వామి, పొనగంటి సాంబాశివరావు, తిరుమల రావు, హేమంత్ రెడ్డి, గుట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించండి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా 12వ మహాసభలో
### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు డిమాండ్




**నమస్తే భారత్ షాద్ నగర్జూన్15:** రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇళ్లను డబుల్ బెడ్ రూమ్ లను ప్రభుత్వం నిర్మించి వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన ఆదివారం నాడు షాద్నగర్ పట్టణంలోని యూనివర్సల్ మినీ ఫంక్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా 12 వ మహాసభలకు హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని భూమిలేని పేదలకు సంవత్సరానికి 12,000 ఇవ్వాలని రైతుబంధు పూర్తిస్థాయిలో వేయాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం గడ్చిన 12 సంవత్సరాల కాలంలో పేద ప్రజలకు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పేద ప్రజల నడ్డి విరిచే విధంగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్ని పోరాటాలకు సమయసం చేయడం కోసం కార్మిక కర్షిక మైత్రితో ఈ యొక్క బీజేపీ ప్రభుత్వం 29 లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు గా తెచ్చి కార్మిక వ్యతిరేక విధానా లను అవలంబిస్తా ఉంది రైతందానికి వ్యతిరేకంగా రైతు చట్టాలను తీసుకొచ్చి రైతుల మెడలకు ఉరితాలుగా బిగిస్తున్న బిజెపి విధానానికి వ్యతిరేకంగా పోరాటానికి సన్నద్ధం కావాలని ఉపాధి హామీ కూలీలను పని దినాలను తగ్గిస్తూ కొత్త చట్టాన్ని తీసుకొస్తూ వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరకకుండా కార్పొరేట్లకు ఊ డిగము చేసే విధంగా కొత్త చట్టాలను తీసుకొస్తా ఉ ండండి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ప్రజా పంపిణీ ద్వారా ఉచితంగా 14 రకాల సరుకులను ఇవ్వాలని గ్యాస్ సిలిండర్ పెట్రోలు నిత్యవసర సరుకులు ధరలను తగ్గించాలని ఆ విధంగా ప్రజలను ప్రభుత్వంపై పోరాటం కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సన్నద్ధం చేయాలన్నారు చేయాలని ఆయన ప్రజలు రైతు కార్మిక వ్యవసాయ కూలీల ప్రజా సమస్యల పైన రానున్న రోజుల్లో బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్ని కార్మికులను కూలీలను సంఘటితం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వహించే పనుల్లో ఉందని జులై ఒకటో తేదీన పెద్ద ఎత్తున పోరాటం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు మా మహాసభలో జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ కార్యదర్శి నివేదికను ప్రవేశ పెడుతూ మాట్లాడారు అనంతరం మండల ప్రతినిధులు చర్చలు జరిపి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించారు



అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఎన్నికజిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా కందుకూరి జగన్ అంజయ్య ఉపాధ్యక్షులుగా శ్రీనునాయక్, బేకరీ అంజయ్య, బి శివ, సహాయ కార్యదర్శిగా సిహెచ్ జంగయ్య, శ్యాంసుందర్ కుమార్, కమిటీ సభ్యులుగా కాళ్ల జంగయ్య, బీజాని అజయ్, బస్సు ఆవుల యాదయ్య, కాపురం దయ్యాల గణేష్, కావాలి జగన్, సిహెచ్ పుష్ప, సత్యం కావాలింజనేయులు, ఏ రవి, పి నరసింహ, సైదమ్మ అంబేద్కర్ దేవయా లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోప్రజా సంఘాల నాయకులు రైతు సంఘం జిల్లాప్రజా సంఘాల నాయకులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దుబ్బాక రామచందర్, సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్, బేరి శ్రీనివాస్ ఆవాజ్ నాయకులు మహమ్మద్ బాబు రాజు ఏటూరి కురుమయ్య మరియు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వ్యవసాయ కార్మికులు ఉ పాధి కూలీలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లిహాూ ప్రాంగణంలోని వీుహాూ పాఠశాలలో నూతన మరుగుదొడ్ల ప్రారంభోత్సవం



కొంపల్లిహాూ ప్రాంగణంలోని వీుహాూ పాఠశాలలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యురాలు శ్రీమతి కందాడి జ్యోత్స్నా శివారెడ్డి గారు ప్రారంభించారు. ఈ మరుగుదొడ్ల నిర్మాణం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (హవీజ) సభ్యుల చొరవతో పాటు దాత అందించిన ఆర్థిక సహకారంతో పూర్తయింది. విద్యార్థులకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టబడింది. ఈ పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు మాజీ ఎడ్యుకేషన్ కమిషన్ చైర్మన్ శ్రీ అకునూరి మురళి గారి మార్గదర్శకత్వంలో, కమిషన్ సభ్యులు శ్రీ చారకొండ వెంకటేష్ గారు మరియు శ్రీ పి.ఎల్. విశ్వేశ్వరరావు గారి సహకారంతో కొనసాగుతున్నాయి. పాఠశాల అభివృద్ధిలో జిల్లా విద్యాశాఖ అధికారి (ఐజూా), మండల విద్యాశాఖ అధికారి (వీజూా), ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మరియు దాత కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అందరి సమిష్టి కృషి ఎంత ముఖ్యమో ఈ సందర్భంగా మరోసారి స్పష్టమైంది.


## చెట్ల కొమ్మల తొలగింపు పనుల కోసం నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**కుత్బుల్లాపూర్, జూన్ 15: ( నమస్తే భరత్ );** విద్యుత్ లైన్లకు అడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మల తొలగింపు (ట్రీ ట్రిమ్మింగ్) పనులు చేపట్టనున్న నేపథ్యంలో జూన్ 16న (మంగళవారం) పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు టీఎస్ఎస్పీడీసీఎల్ కుత్బుల్లాపూర్ ఆపరేషన్ విభాగం అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) తెలిపారు. ఈ మేరకుఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సుభాష్నగర్ సబ్స్టేషన్ పరిధిలోని 11 కేవీ పద్మానగర్ ఫీడర్ కింద ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. ప్రభావిత ప్రాంతాలు: పద్మానగర్ ఫేజ్--2, పద్మానగర్ రింగ్ రోడ్, అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11 కేవీ సూర్యానగర్ ఫీడర్ పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ప్రభావిత ప్రాంతాలు: సూర్యానగర్, రామ్రెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్, పద్మ నగర్ ఫేజ్--1, బాల్రెడ్డి నగర్, బాపునగర్, శ్రీరామ్నగర్, విద్యుత్ వ్యవస్థ నిర్వహణ, భద్రతా చర్యల్లో భాగంగా చేపడుతున్న ఈ పనులకు స్థానిక ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

# కబ్జాపై కొరడా..! కేసులు, నోటీసులను బేఖాతరు చేసిన ఆక్రమణదారులు

### - గాజులరామారం సర్వే నెం.79లో భారీ కూల్చివేతలు - ప్రోక్లైనర్ అడ్డుకునే యత్నం..
### పోలీసుల జోక్యం – ప్రహరీ గోడ, పునాదుల తొలగింపుతో ప్రభుత్వ భూమి స్వాధీనం
### - బండరాయితో అధికారులను బెదిరించిన ఫిరోజ్ ఖాన్
### - హైడ్రామా మధ్య స్పృహ కోల్పోవడంతో ఆస్పత్రికి తరలింపు
### - ప్రభుత్వ భూముల ఆక్రమణను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్న రెవెన్యూ అధికారులు



**కుత్బుల్లాపూర్, జూన్ 15 ( నమస్తే భరత్ ):** ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై రెవెన్యూ యంత్రాంగం కొరడా ఝుళిపించింది. గాజులరామారం పరిధిలోని సర్వే నంబర్--79లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వ్యవహారంలో సోమవారం భారీ కూల్చివేతలు నిర్వహించారు. పోలీసుల భారీ బందోబస్తు మధ్య జరిగిన ఈ చర్యలు స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. రెవెన్యూ శాఖ అధికారుల వివరాల ప్రకారం, ప్రభుత్వ భూమిగా నమోదైన స్థలంలో ఫిరోజ్ ఖాన్ అక్రమంగా ప్రహరీ గోడతో పాటు నిర్మాణాలకు సంబంధించిన పునాదులు ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో ఈ నెల 13న కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. అయినప్పటికీ ఆక్రమణదారులు కేసులు, నోటీసులను బేఖాతరు చేస్తూ నిర్మాణ కార్యకలాపాలు కొనసాగించడంతో అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. సోమవారం ఉ దయం కూల్చివేతల కోసం ప్రోక్లైనర్ యంత్రం సంఘటనా స్థలానికి చేరుకోగానే పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అధికారులు ఎంతగా వారించినా వినకుండా ఫిరోజ్ ఖాన్ బండరాయిని చేతబట్టి ప్రోక్లైనర్ డ్రైవర్తో పాటు రెవెన్యూ అధికారులను బెదిరించేందుకు ప్రయత్నించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులు కూడా కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించగా, ప్రోక్లైనర్ యంత్రంపై రాళ్లు విసిరి గందరగోళ పరిస్థితులు సృష్టించారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితి అదుపు తప్పే అవకాశముండటంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగి అక్కడున్న వారిని నియంత్రించారు. కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించిన కొందరిని అదుపులోకి తీసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం పోలీసుల రక్షణ నడుమ రెవెన్యూ అధికారులు తమ చర్యలను కొనసాగించారు. ఈ హైడ్రామా మధ్య ఫిరోజ్ ఖాన్ ఒక్కసారిగా స్పృహ కోల్పోయి కుప్పకూలడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు



ఆయనను సమీప ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొన్నప్పటికీ అధికారులు వెనక్కి తగ్గకుండా కూల్చివేతలను పూర్తి చేశారు. పోలీసుల పహారా నడుమ ప్రహరీ గోడతో పాటు నిర్మాణ పునాదులను పూర్తిగా తొలగించారు. కూల్చివేత ప్రక్రియ ముగిసే వరకు జీడిమెట్ల ఎస్ఐలు ప్రేమ్ సాగర్, శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు కొనసాగింది. ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ లేదు : ఆర్ఐ ఖలీంప్రభుత్వ భూములను ఆక్రమించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఖలీం స్పష్టం చేశారు. "అధికారిక రికార్డుల ప్రకారం ఈ స్థలం ప్రభుత్వానికి చెందినది. ప్రభుత్వ ఆస్తులను కాపాడటం మా బాధ్యత. ఎంతటి వారైనా ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు" అని ఆయన హెచ్చరించారు.




# దాహంతో నిజాంపేట్... నిద్రలో వాటర్‌బోర్డు!

- నిజాంపేట్‌కు నీళ్లు కరువు... అధికారులకు పట్టదా? - రోజురోజుకూ ముదురుతున్న తాగునీటి సంక్షోభం - ఐదు లక్షల జనాభాకు వారానికి ఒక్కసారే తాగునీటి సరఫరా


- నీరు లేకున్నా బిల్లుల వసూళ్లు.. ట్యాంకర్ల వ్యాపారంపై అనుమానాలు

- 14 ఎంజీడీ కేటాయింపు, కోటి లీటర్ల అదనపు నీరు కోరిన జేఏసీ



ప్రగతి నగర్, జూన్ 15 ( నమస్తే భరత్ )నిజాంపేట్ సర్కిల్ పరిధిలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతుండటంతో లక్షలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీటి సరఫరా పెరగకపోవడంతో అనేక కాలనీల్లో నీటి కోసం ప్రజలు ఎదుర ుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో నిజాంపేట్ సర్కిల్ జేఏసీ ప్రతినిధులు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ డిప్యూటీ జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్, మేనేజింగ్ డైరెక్టర్‌లకు వినతిపత్రం సమర్పించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. జేఏసీ ప్రతినిధుల వివరాల ప్రకారం నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ప్రస్తుతం సుమారు ఐదు లక్షల జనాభా నివసిస్తోంది. ప్రగతి నగర్, బాచుపల్లి, నిజాంపేట్ తదితర ప్రాంతాల్లో పంపింగ్ స్టేషన్లు ఉన్నప్పటికీ అవసరమైన స్థాయిలో నీటి సరఫరా జరగడం లేదని పేర్కొన్నారు. దీంతో అనేక కాలనీల్లో వారానికి ఒక్కసారి మాత్రమే తాగునీరు అందుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రతి వ్యక్తికి రోజుకు 130 లీటర్ల తాగునీరు అందాల్సి ఉన్నప్పటికీ వాస్తవ పరిస్థితుల్లో కనీస అవసరాలు కూడా తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి కొరత తీవ్రంగా ఉన్న సమయంలోనే ట్యాంకర్ల ద్వారా నీటి విక్రయాలు పెరగడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. పైప్‌లైన్ లీకేజీలు, పాత మోటార్లు, సిబ్బంది కొరత, నిర్వహణ లోపాలు నీటి సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని జేఏసీ ఆరోపించింది. లక్షల రూపాయలు చెల్లించి నీటి కనెక్షన్లు పొందిన వినియోగదారులకు సరైన సరఫరా అందకపోయినా కనీస





బిల్లుల వసూళ్లు కొనసాగించడం అన్యాయమని మండిపడింది. ప్రగతి నగర్ ప్రాంతానికి రోజుకు కనీసం ఒక కోటి లీటర్ల అదనపు తాగునీటిని సరఫరా చేయాలని, నిజాంపేట్ సర్కిల్‌కు కనీసం 14 ఎంజీడీ నీటి కేటాయింపునకు అవసరమైన ట్రాన్స్‌మిషన్ అలొకేషన్ ఆర్డర్ (టీఏఓ) మంజూరు చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది. అలాగే ట్యాంకర్ల ద్వారా జరుగుతున్న నీటి విక్రయాలపై సమగ్ర విచారణ జరిపి, పైప్‌లైన్ లీకేజీలు, పంపింగ్ వ్యవస్థలోని లోపాలను తక్షణమే సరిచేయాలని కోరింది. తాగునీటి సమస్యను అత్యవసర అంశంగా పరిగణించి వెంటనే చర్యలు తీసుకోవాలని జేఏసీ ప్రతినిధులు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## కొంపల్లిగ్రామ ప్రాంగణంలోని వీరాల పాఠశాలలో నూతన మరుగుదొడ్ల ప్రారంభోత్సవం



కొంపల్లి గ్రామ ప్రాంగణంలోని వీరాల పాఠశాలలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యురాలు శ్రీమతి కందాడి జ్యోత్స్న శివారెడ్డి గారు ప్రారంభించారు. ఈ మరుగుదొడ్ల నిర్మాణం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) సభ్యుల చొరవతో పాటు దాత అందించిన ఆర్థిక సహకారంతో పూర్తయింది. విద్యార్థులకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టబడింది. ఈ పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు మాజీ ఎడ్యుకేషన్ కమిషన్ చైర్మన్ శ్రీ అకునూరి మురళి గారి మార్గదర్శకత్వంలో, కమిషన్ సభ్యులు శ్రీ చారకొండ వెంకటేష్ గారు మరియు శ్రీ పి.ఎల్. విశ్వేశ్వరరావు గారి సహకారంతో కొనసాగుతున్నాయి. పాఠశాల అభివృద్ధిలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ), మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ), ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు మరియు దాత కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అందరి సమిష్టి కృషి ఎంత ముఖ్యమో ఈ సందర్భంగా మరోసారి స్పష్టమైంది.

# అర్హుల గుర్తింపులో పారదర్శకత పాటించాలి -- జిల్లా కలెక్టర్ అంకిత్



నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)భద్రాద్రి జిల్లాలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. రెండవ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గృహనిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండో విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 2,000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందుకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పూరి గుడిసెలు, నివాసయోగ్యం కాని ఇళ్లు, వివరాలను సేకరిస్తూ నిర్వహిస్తున్న సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో చేపడుతున్న పరిశీలనల్లో పారదర్శకత, నిష్పాక్షికత పాటించి అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా చూడాలని సూచించారు. సమావేశంలో మండలాల వారీగా నియమించిన పరిశీలన అధికారుల సంఖ్య, వారి పనితీరు, క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహిస్తున్న విధానంపై సమగ్రంగా చర్చించారు. ఇంటింటికీ వెళ్లి అర్హుల వివరాలను నమోదు చేయడం, భౌతిక పరిశీలన నిర్వహించడం, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం వంటి అంశాలపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా మండలాల వారీగా ఆధార్ నవీకరణ కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలపై కూడా సమీక్ష నిర్వహించారు. ఆధార్



నవీకరణ ప్రక్రియను వేగవంతం చేసి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు గృహ వసతి కల్పించడమే లక్ష్యమని, అధికారులు సమన్వయంతో పనిచేసి పథకం అమలును విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఈ సమావేశం లో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, గృహ నిర్మాణ శాఖాధికారి సవేరామ్, ఎంపీడీవోలు, గృహ నిర్మాణశాఖ ఏ ఈ లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆధ్వర్యంలో మూడు రోజుల ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్ర

### ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం సరస్వతి



నర్సంపేట జూన్ 15 (నమస్తే భారత్ ) :పర్యాటకులు, భక్తులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో ఆధ్వర్యంలో జూన్ 20వ తేదీ (శనివారం) ఉదయం 3 గంటలకు 36 సీట్ల సూపర్ లగ్జరీ బస్సుతో మూడు రోజుల ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్రను నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీమతి ఎం. సరస్వతి తెలిపారు. ఈ యాత్రలో ప్రముఖ పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, మహానంది, బనగానపల్లె, యాగంటి, జోగులాంబ అమ్మవారి ఆలయం (శక్తి పీఠం), అలాగే స్వర్ణగిరి క్షేత్రాలను సందర్శించే అవకాశం కల్పించనున్నారు. యాత్రకు ఒక్కో ప్రయాణికుడికి టికెట్ ధర 2,600 రూపాయలు నిర్ణయించినట్టు తెలిపారు. భక్తులు, పర్యాటకులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని డిపో మేనేజర్ కోరారు. ముందస్తు సీట్ల బుకింగ్ కోసం 9704644543, 8688357107 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్రకు పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున ఆసక్తి గల యాత్రికులు ముందుగానే తమ సీట్లను బుక్ చేసుకోవాలని డిపో మేనేజర్ అధికారులు తెలిపారు.

# రైతులకు యూరియా బుకింగ్ యాప్ పై అవగాహన కార్యక్రమం

- పినపాక వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు



నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)రైతులకు యూరియా బుకింగ్ యాప్‌పై అవగాహన కార్యక్రమంపినపాక మండలంలోని రైతులకు యూరియా బుకింగ్ యాప్‌పై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ మేరకు వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం జూన్ 16వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమం పినపాక రైతు వేదికలో జరుగుతుంది. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించనున్నారు. రైతులు సకాలంలో ఎరువులు పొందేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా యూరియా బుకింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ యాప్ ద్వారా రైతులు సులభంగా యూరియా బుకింగ్ చేసుకోవచ్చు. ఎరువుల పంపిణీలో పారదర్శకత పెంచడం ఈ యాప్ ప్రధాన లక్ష్యం. రైతులు తమ మొబైల్ ఫోన్ ద్వారా యాప్‌ను వినియోగించుకోవచ్చు. యాప్‌లో నమోదు విధానం గురించి వివరించనున్నారు. బుకింగ్ ప్రక్రియపై రైతులకు ప్రత్యక్షంగా సూచనలు ఇవ్వనున్నారు. యాప్‌లో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కార మార్గాలను తెలియజేయనున్నారు. రైతుల సందేహాలకు నిపుణులు సమాధానాలు ఇవ్వనున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర స్థాయి అధికారులు కూడా పాల్గొంటారు. వ్యవసాయ రంగంలో డిజిటల్ సేవల ప్రాధా న్యతను వివరించను న్నారు. రైతులు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని అధికారులు కోరారు. యూరియా సరఫరా ప్రక్రియలో తాజా మార్పులను తెలియజేయ నున్నారు. ఎరువుల వినియోగంపై కూడా సూచనలు అందించ నున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంటల సాగులో ఎరువుల పాత్రను వివరించను న్నారు. యాప్ ద్వారా సమయం, ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. రైతులకు అవసరమైన సమాచారాన్ని ఒకే వేదికపై అందించనున్నారు. ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయో గకరంగా ఉ ంటుందని అధికారులు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారులు కూడా కార్యక్రమంలో పాల్గొంటారు. రైతుల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ సాంకేతికతను మరింత చేరువ చేయనున్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకొని యూరియా బుకింగ్ యాప్‌పై పూర్తి అవగాహన పొందాలని వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు.

# దాహార్తిని తీర్చండి.. నీటి సమస్యపై వెంటనే చర్యలు తీసుకోండి

- అధికారులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశాలు - రామకృష్ణ నగర్, బాల్‌రెడ్డి నగర్‌లో ఎమ్మెల్యే క్షేత్రస్థాయి పర్యటన - మురుగునీరు కలవడంతో తాగునీటి కోసం ప్రజల అవస్థలు

- లో ప్రెజర్ కారణంగా చివరి ఇంటి వరకు చేరని నీటి సరఫరా

- పెండింగ్ సీసీ రోడ్లు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి హామీ





కుత్బుల్లాపూర్, జూన్ 15 ( నమస్తే భరత్ ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని, ప్రస్తుతం నెలకొన్న నీటి కొరతను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం 131వ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్, బాల్‌రెడ్డి నగర్ కాలనీల్లో ఆయన అధికారులతో కలిసి పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ నగర్ వాసులు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. తాగునీటిలో మురుగునీరు కలవడం వల్ల నీటిని వినియోగించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సరఫరా కూడా తక్కువ ఒత్తిడితో జరుగుతుండటంతో అవసరమైన మేర నీరు అందడం లేదని వాపోయారు. దీంతో తాగునీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నామని తెలిపారు. అదేవిధంగా బాల్‌రెడ్డి నగర్ కాలనీవాసులు కూడా లో ప్రెజర్ కారణంగా తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యేకు వివరించారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని, పార్కు సమీపంలో ఉన్న విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి కాలంలో తాగునీటి కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్కువ ఒత్తిడితో నీటి సరఫరా జరగడం వల్ల కాలనీల్లోని చివరి ఇంటి వరకు నీరు చేరడం లేదని పేర్కొన్నారు. తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ ఈఈ భద్రు, వాటర్ వర్క్స్ డీజీఎం ప్రసాద్‌రావు, ఏఈ గోపాలకృష్ణ, ఎలక్ట్రికల్ అధికారి రవీందర్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, మాజీ కౌన్సిలర్లు కిషన్‌రావు, సూర్యప్రభ, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రాపర్తి నగర్ బాలికపై దాడి ఘటన: నిందితుడ్ని కఠినంగా శిక్షించాలి

- ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి గరిష్ఠ శిక్ష వేయాలని డిమాండ్

- జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా



నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)ఖమ్మం నగరం రాపర్తి నగర్‌లో 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి యత్నించి 4వ అంతస్తు నుంచి కిందకు నెట్టిన ఘటన మానవత్వానికే మాయని మచ్చ అని గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ 6న జరిగిన ఈ అమానుష ఘటనలో నిందితుడు గౌస్ బాలికపై లైంగిక దాడికి యత్నించి, ఆమె కేకలు వేయడంతో సాక్ష్యాలు లేకుండా చేయడానికి బాలికను అపార్ట్‌మెంట్ పైనుంచి తోసేశాడనీ . ఈ దాడిలో బాలిక వెన్నుముక, పక్కటెముకలు విరిగి తీవ్రంగా గాయపడి ప్రస్తుతం హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతోందనీ వార్తలు వస్తున్నాయని చిన్నారిపై ఇంత కిరాతకంగా ప్రవర్తించిన నిందితుడ్ని చట్టంలోని అత్యంత కఠిన సెక్షన్ల కింద శిక్షించాలని డిమాండ్ చేశారు. పోక్సో యాక్ట్, బి ఎన్ ఎస్ హత్యాయత్నం కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి గరిష్ఠ శిక్ష వేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసులను కోరారు. బాధిత బాలికకు నిమ్స్‌లో ఉచితంగా మెరుగైన వైద్యం అందించడంతో పాటు, కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, పునరావాసం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నిందితుడికి ఎలాంటి రాజకీయ/ప్రభావిత వ్యక్తుల అండదండలు లేకుండా, చట్టం తన పని తాను చేసేలా చూడాలని అన్నారు. సమాజంలో బాలికల భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి కామాంధులను కఠినంగా శిక్షించడం ద్వారానే ఇతరులకు హెచ్చరిక జారీ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులుకె రమాదేవి,నూనె రమణ,బట్రాజు సమత,గుండాల కొమరమ్మ, వి నాగమణి ,రాజేశ్వరి, మైపా నాగమణి,,,పద్మ, నువ్వుల వజ్రమ్మ,సీత, డి రవి, భూక్య రమేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు

# వెల్ జర్ల రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వ నూతన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై రైతులకు.డీలర్లు వాలంటీరులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది



నమస్తే భరత్ షాద్ నగర్ జూన్ 15:మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమారు మాట్లాడుతూ ఈ ఫెర్టిలైజట్ బుకింగ్ యాప్ వల్ల అందరూ రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉంచడం మరియు ఎరువుల పారదర్శకంగా పంపిణి జరుగుతుంది రాష్ట్ర స్థాయి లో రైతులకు ఈ ఫర్టిలైజర్ అప్ పై సందేహాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800237157 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులో ఉంచడం జరిగింది మరియు ప్రతి డీలర్ల షాప్ వద్ద ఇద్దరూ వాలంటీరులను ఉంచడం జరిగింది మరియు ప్రతి గ్రామంలో ముగ్గురు వాలంటీరిలకు అవగాహనా కల్పించి అందుబాటులో ఉంచడం జరిగింది అదేవిధంగా ప్రతి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు ఫర్టిలైజర్ యాప్ పై ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుంది అని తెలిపాడు. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై రైతులకు ,డీలర్లు కు మరియు వాలంటీరులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు గోవర్ధన్ ,మహేందర్ మరియు రైతులు ,డీలర్లు పాల్గొన్నారు.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

## దాదాపు నాలుగు వేల వరకు పెరిగిన తులం ధర



హైదరాబాద్, ఏప్రిల్8 : యుద్దానికి తాత్కాలికంగా బ్రేక పడడంతో పసిడి ప్రియులకు షాక్ ఇచ్చే విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,49,840 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,37,350 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,12,380 దగ్గర ట్రేడ్ అయింది. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం బుధవారం 24 క్యారెట్లపై 3,980 రూపాయలు.. 22 క్యారెట్లపై 3,650 రూపాయలు.. 18 క్యారెట్లపై 2,990 రూపాయలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్‌లో ఉదయం పది గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,53,820 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,41,000 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,15,370 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఈ రోజు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండిపై పది వేలు పెరిగి 2,65,000 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల వెండిపై వెయ్యి పెరిగి 26,500 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

# యుద్ధం ఇరాన్, ఇజ్రాయెల్‌ది..

# లాభం మాత్రం ఒమన్‌ది..!



ఢిల్లీ,: ఇరాన్, అమెరికా దేశాల మధ్య ఉద్రిక్తతలకు తాత్కాలికంగా తెరపడింది. రెండు దేశాలు రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ ఒప్పందంలో అందరినీ ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే.. ఈ ఘర్షణతో ఎలాంటి ప్రత్యక్ష సంబంధంలేని ఒమన్ దేశం ఆర్థికంగా భారీగా లాభపడబోతున్నది. హర్మూజ్ జలసంధి ని తిరిగి తెరిచేందుకు కుదిరిన ఒప్పందంలోని ఓ నిబంధన ఒమన్‌కు కాసుల వర్షం కురిపించనుంది. హర్మూజ్ జలసంధికి ఒకవైపు ఇరాన్ ఉండగా.. మరోవైపు ఒమన్ భూభాగమైన ముసందమ్ ద్వీపకల్పం ఉంది. తాజా ఒప్పందం ప్రకారం.. ఈ జలసంధి గుండా ప్రయాణించే ప్రతి నౌక నుంచి ఇరాన్‌తోపాటు ఒమన్ కూడా రవాణా రుసుము వసూలు చేస్తుంది. ఒక్కో నౌకపై సుమారు 2 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.16.7 కోట్లు) వరకు వసూలు చేయనుండగా.. ఇందులో ఒమన్‌కు కూడా మంచి వాటా లభించనుంది. దాంతో ఒమన్ ఖజానాకు రోజూ వందల కోట్ల ఆదాయం వచ్చి చేరనుంది. అమెరికా, ఇరాన్ మధ్య దశాబ్దాలుగా నెలకొన్న వివాదాల్లో ఒమన్ తరచూ మధ్యవర్తిగా వ్యవహరిస్తూ వస్తున్నది. శాంతి చర్చల్లో కీలకపాత్ర పోషించినందుకు ప్రతిఫలంగానే ఇప్పుడు ఈ ఆర్థిక ప్రయోజనాన్ని పొందుతోందని అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఒప్పందంతో మధ్యప్రాచ్యంలో ఒమన్ వ్యూహాత్మక ప్రాధాన్యం మరోసారి రుజువైంది. అయితే ఈ టోల్ ఫీజు ఏర్పాటుపై కొన్ని దేశాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఇరాన్, ఒమన్‌లు లాభపడినప్పటికీ ఈ అదనపు రుసుము భారం చివరికి ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులపైనే పడుతుందని విమర్శిస్తున్నాయి. మొత్తం మీద ఈ కాల్పుల విరమణ ఒప్పందం ఇరాన్‌కు దాడుల నుంచి ఉపశమనాన్ని, అమెరికాకు చమురు రవాణాకు హామీని ఇచ్చింది. అయితే ఎలాంటి ఘర్షణలోనూ పాలుపంచుకోని ఒమన్‌కు మాత్రం ఊహించని రీతిలో భారీ ఆర్థిక లాభాన్ని తెచ్చిపెట్టింది. అందుకే అంతర్జాతీయ మీడియా దీనిని 'ఒమన్ సైజ్ గెయిన్' గా అభివర్ణిస్తోంది.

# జనసేపు వైపు నేతల చూపు

## జనసేన

కాకినాడ, : దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల పెంపుతో ఏపీ పొలిటికల్స్‌లో సరికొత్త డిస్కషన్ స్టార్ట్ అయింది. ఏపీలో 175గా ఉన్న అసెంబ్లీ స్థానాలు 269కి, 25 లోక్‌సభ సీట్లు 38కి పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. సీట్ల పెరుగుదల టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికే ఎక్కువ ప్లస్ పాయింట్ అవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. 175 సీట్లలో 164 సాధించిన కూటమి, 269 సీట్లలో 135 మ్యాజిక్ ఫిగర్‌ను ఈజీగా చేరుకోవచ్చని అంచనాలు ఉన్నాయి. అధికారంలో ఉన్న కూటమి పునర్విభజనను తమకు అనుకూలంగా మార్చుకునే అవకాశం ఉంది. అయితే ఆల్రెడీ 175 నియోజకవర్గాల్లోనే బలమైన అభ్యర్థులు లేక ఇబ్బంది పడుతున్న వైసీపీకి.. పెరిగే సీట్లలో క్యాండిడేట్స్‌ను నిలబెట్టడం, గెలుపు గుర్రాలను ఎంపిక చేయడం పెద్ద సవాల్‌గా మారే ఛాన్స్ ఉందంటున్నారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపు ఫ్యాన్ పార్టీకి ఇబ్బందికర సిచ్యువేషన్స్‌ను క్రియేట్ చేయొచ్చన్న చర్చ జరుగుతోంది. టీడీపీలో టికెట్ ఆశావహులు ఎక్కువగానే ఉంటారు. గత ఎన్నికల్లోనే తమకు సీటు ఇవ్వలేదని అలిగిన నేతలు..సీటు త్యాగం చేసి పదవులు దక్కట్లేదన్న అసంతృప్తిలో ఉన్న నేతలు చాలామందే ఉన్నారు. అలాంటి వారికి సీట్ల పెంపుతో అవకాశం దక్కడం పక్కా. కూటమిగా వెళ్లినా సొంత పార్టీ నేతలకు టికెట్ల కేటాయింపు చంద్రబాబుకు ఈజీ కానుంది. గత ఎన్నికలప్పుడు సీట్ల పంపకాల కోసం పడ్డ ఇబ్బందులు ఈసారి ఉండకపోవచ్చు. ఇక 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ సీట్లలో పోటీ చేసి గెలిచి వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించిన జనసేన వచ్చే ఎన్నికల కోసం ఇప్పటినుంచే సమాయత్తం అవుతోంది. యువతకు ఎక్కువ అవకాశాలు ఇచ్చే యోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అసెంబ్లీ, లోక్ సభ సీట్ల పెంపు జనసైనికులకు వరంగా మారే అవకాశంఉంది. అయితేటీడీపీతో పొత్తులో ఉండటంతో తమకు రాజకీయ అవకాశాలు దక్కవేమోనన్న ఆందోళనలో ఉన్న పలువురు జనసేన నేతలకు గతంలోనే క్లారిటీ ఇచ్చారు పవన్. రిజర్వేషన్లు, స్థానిక పరిస్థితులు, పొత్తులను బట్టి టికెట్లు వస్తాయి. సీటు రాని వారికి నామినేటెడ్ పోస్టులు దక్కుతాయంటూ భరోసా ఇచ్చారు. అలా ఆయన మాటే శాసనంగా జనసేన కోసం పని చేస్తున్న వారికి సీట్లసంఖ్య పెంపు స్వీట్ న్యూస్‌గా మారనుంది. గత ఎన్నికల్లో జనసేన నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన 21 మందిలో ఎక్కువ మంది కొత్త వాళ్లే. పైగా కార్యకర్త స్థాయి నేతలకు టికెట్ ఇచ్చి చట్టసభల్లో అడుగు పెట్టే అవకాశం కల్పించారు పవన్. రాబోయే ఎన్నికల్లో మరింత మంది యువ నేతలకు అవకాశాలు దక్కనున్నాయి. పైగా మహిళ రిజర్వేషన్లు అమల్లోకి వస్తే వీర మహిళలకు సీట్లు దక్కనున్నాయి. దీంతో ఇప్పుడు అందరి చూపు జనసేన వైపు అన్నట్లుగా మారిపోయింది సీన్. జనసేనలోకి వెళ్తే సీటు గ్యారెంటీ. ఇప్పుడీ ఈక్వేషన్ ఏపీ పాలిటిక్స్‌లో తెగ ఇంట్రెస్టింగ్‌గా మారింది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశపడుతున్నవారికి జనసేన బెస్ట్ ఆప్షన్‌గా కనిపిస్తోందట. ఈసారి పొత్తులో భాగంగా జనసేనకు గతంలో కంటే డబుల్, ట్రిపుల్ సీట్లు దక్కుతాయని ఆశావహులు లెక్కలేసుకుంటున్నారు. ఏపీ అసెంబ్లీలో సీట్ల సంఖ్య 269కి చేరితే జనసేనకు యాభై నుంచి డెబ్భై ఎమ్మెల్యే సీట్లు దక్కుతాయనేది కొందరి అంచనా. ఇక లోక్‌సభ సీట్లు 38కి పెరిగితే..జనసేన పది దాకా లోక్‌సభ సీట్లలోపోటీ చేసే ఛాన్స్ ఉందనేది ఇంకో లెక్క. ఈ క్రమంలో ఇప్పటి నుంచే జనసేనలో చేరి జనంలోనూ, పవన్ దృష్టిలోనూ పడితే టికెట్ తమకే దక్కుతుందని..వన్స్ పార్టీ బీఫామ్ దక్కితే గెలుపు ఈజీ అవుతుందని మాస్టర్ ప్లాన్ వేసుకుంటున్నారట పలువురు నేతలు. జనసేన తలుపులు తెరిస్తే చాలు గాజు గ్లాస్‌లో టీ తాగేందుకు తెగ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారట పలువురు లీడర్లు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన నేతలు..జనసేనవైపు చూస్తున్నారట. అసెంబ్లీ, లోక్‌సభ సీట్ల పెంపు జనసైనికులకు, జనసేన కు నయా జోష్ తెస్తుందన్న టాక్ అయితే బలంగా వినిపిస్తోంది.

# స్మార్ట్‌ఫోన్లు, టీవీలు మరింత ప్రియం!



**4-8 శాతం వరకు పెరిగే అవకాశం**

**అధిక డిమాండ్‌తో మెమరీ చిప్‌ల ధరలు పెరగడమే కారణం**

న్యూఢిల్లీ, : వచ్చే రెండు నెలల్లో దేశంలో స్మార్ట్‌ఫోన్లు, టెలివిజన్లు, ల్యాప్‌టాప్‌ల ధరలు 4-8 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. గత ఏడాది నవంబర్-డిసెంబర్‌లో 21 శాతం పెరిగిన ధరలకు అదనంగా ఈ భారం పడనున్నది. కృత్రిమ మేధ(ఏఐ), అధిక-పనితీరు గల కంప్యూటింగ్ టెక్నాలజీలను వేగంగా స్వీకరిస్తున్న దరిమిలా మెమెరీ చిప్‌లకు డిమాండు పెరగడం ఈ పెరుగుదలకు ప్రధాన కారణం. మార్కెట్ ట్రాకర్ కౌంటర్‌పాయింట్ రిసెర్చ్ ప్రకారం మెమరీ చిప్ మార్కెట్ హైపర్-బుల్ దశకు చేరుకుంది. గత త్రైమాసికంలో 50 శాతం పెరిగిన మెమరీ చిప్‌ల ధరలు ఈ త్రైమాసికంలో మరో 40-50 శాతం పెరగవచ్చు. ఏప్రిల్-జూన్‌లో అదనంగా 20 శాతం పెరుగుతాయని అంచనా. ఈ పరిణామం ఇప్పటికే వివో, నథింగ్ వంటి స్మార్ట్‌ఫోన్ తయారీదారులపై ప్రభావం చూపుతున్నది. జనవరిలోనే ఈ కంపెనీలు తమ ఫోన్ల ధరలను రూ. 3,000-రూ. 5,000 వరకు పెంచాయి. కొన్ని కంపెనీల తయారీదారులు మెమరీ చిప్‌లను సంపాదించేందుకు ఇబ్బంది పడుతున్నారు. కొడక్, థామ్సన్, బ్లావ్‌పంక్ట్ బ్రాండ్ల టీవీలను విక్రయించే సూపర్ ప్లాస్ట్రోనిక్స్ ఈ చిప్ కొరత కారణంగా తనకు వచ్చిన ఆర్డర్లలో కేవలం 10 శాతాన్ని మాత్రమే నెరవేర్చగలుగుతున్నది. గత నవంబర్‌లో 7 శాతం ధరలు పెంచామని, ఈనెలలో మరో 10 శాతం ధరలు పెంచుతామని, ఫిబ్రవరిలో మరో 4 శాతం పెంపు ఉంటుందని కంపెనీ సీఈవో నవనీత్ సింగ్ మార్వా తెలిపారు. రిటైల్ చెయిన్లు ఇప్పటికే ల్యాప్‌టాప్ ధరలను 5-8 శాతం పెంచగా, ధరల పెంపుపై ప్రధాన టెలివిజన్ బ్రాండ్లు ఆలోచన సాగిస్తున్నాయి. ఈ పెరుగుదల తక్షణ డిమాండుపై ప్రభావం చూపగలదని గ్రేట్ ఈస్టర్న్ రిటైల్ డైరెక్టర్ పుల్కిత్ బెయిడ్ తెలిపారు. గత ఏడాది నవంబర్-డిసెంబర్‌లో స్మార్ట్‌ఫోన్ల ధరలు 3-21 శాతం పెరిగినట్లు ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ (ఏఐఎంఆర్‌ఏ) పేర్కొన్నది. రానున్న నెలల్లో స్మార్ట్‌ఫోన్ల ధరలు 30 శాతం పెరిగే అవకాశం ఉందని 1.50 లక్షల స్టోర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏఐఎంఆర్‌ఏ వెల్లడించింది.

# పెట్రోల్, డీజిల్, ఎరువులపై యుద్ధ ప్రభావం

యుద్ధాల్లో స్పష్టమైన విజేతలు ఉండటం చాలా అరుదు. సామాన్య ప్రజలే తరచూ భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి ఉంటుంది. ప్రపంచ ఇంధన మార్కెట్లు, సరఫరా గొలుసులు అస్తవ్యస్థంగా మారడంతో, కొన్ని దేశాలు తీవ్ర ఆర్థిక పర్యవసనాలను ఎదుర్కోవాల్సి వస్తోంది. అయితే ఇంతటి అనిశ్చితిలోనూ కొన్ని దేశాలు సరికొత్త వ్యూహాత్మక అవకాశాల కోసం చూస్తున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా ఆ ప్రాంతంలో ప్రతికూల పరిణామాలను కలిగిస్తోంది. గల్ఫ్ దేశాలను అస్థిరపరిచింది. మధ్య ప్రాచ్యంలోని వేలాది మంది ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో తమ ఇళ్లను విడిచి బయటికి వెళ్లిపోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. చమురు ధరల పెరుగుదల, గల్ఫ్‌లో హార్ముజ్ జలసంధి వద్ద సముద్ర రవాణాకు కలుగుతున్న అంతరాయం వ్యాపారులకు, వినియోగదారులకు మరింత ఖర్చును పెంచుతోంది. ఇరాన్ రష్యాకు కీలకమైన మిత్రదేశం. అత్యంత ముఖ్యమైన సైనిక భాగస్వామి. సిరియాలో బషర్ అల్-అసద్ ప్రభుత్వాన్ని కుప్పకూల్చడం, వెనెజ్వెలాలో నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించిన తర్వాత.. మాస్కోకు దౌత్యపరంగా ఎదురైన మరో ఎదురుదెబ్బ ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో మరణించడం. అయితే, మధ్య ప్రాచ్యంలో నెలకొన్న సంక్షోభం యుక్రెయిన్‌తో రష్యా తలపడుతోన్న యుద్ధానికి ప్రయోజనకరంగా మారవచ్చు. ఎందుకంటే, అమెరికా తన సైనిక బలగాలను మధ్య ప్రాచ్య సంక్షోభం వైపు మళ్లించవచ్చు." పేట్రియాట్ క్షిపణులు, ఇంటర్‌సెప్టార్లు తగ్గిపోవడం రష్యాకు ప్రయోజనకరంగా మారుతుంది. దీనివల్ల యుక్రెయిన్‌కు అందే ఆయుధాల సంఖ్య తగ్గిపోతుంది" అని సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్‌కు చెందిన పారిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పొలిటికల్ స్టడీస్‌లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ నికోల్ గ్రాజేవ్‌స్కీ పర్షియన్‌కు చెప్పారు. తెహ్రాన్‌కు షాహెద్ డ్రోన్ల అవసరం పెరిగినందువల్ల యుక్రెయిన్‌లో మాస్కో సామర్థ్యాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపకపోవచ్చని నిపుణులు అంటున్నారు. "యుక్రెయిన్‌తో యుద్ధం మొదలైనప్పుడు ఒక నిర్దిష్ట కాలం పాటు రక్షణ సహకారాల్లో భాగంగా రష్యా ఇరాన్‌పై ఆధారపడింది. అప్పుడు ఇరాన్ షాహెద్ డ్రోన్లను అందించింది. ముఖ్యంగా 2022-23ల్లో వీటి ప్రొడక్షన్ టెక్నాలజీని, ఈ డ్రోన్ల లైసెన్స్‌లను రష్యాకు అందించింది" అని అమెరికాలోని సెంటర్ ఫర్ నాన్-ప్రొలిఫరేషన్ స్టడీస్‌కు చెందిన యురేసియా డైరెక్టర్ హన్నా నోట్ తెలిపారు. 'ఇప్పుడు యుక్రెయిన్‌లో యుద్ధం కొనసాగించడానికి రష్యాకు ఇరాన్ మద్దతు అవసరం లేని దశలో ఉంది. రష్యా సొంతంగా షాహెద్ డ్రోన్లను ఉత్పత్తి చేసుకోగలదు" అని తెలిపారు. ఇదే సమయంలో చమురు, గ్యాస్ సరఫరాలకు అత్యంత కీలక మార్గమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో చమురు ధరలు పెరిగాయి. ఇది యుక్రెయిన్ యుద్ధంతో తీవ్ర ఒత్తిడికి గురైన రష్యాకు కొంత ఆర్థిక ఉపశమనం కలిగిస్తుంది. రష్యా బడ్జెట్ ఎక్కువగా ఆ దేశ చమురు ఎగుమతులపైనే ఆధారపడింది. అప్పట్లో బ్యారల్ చమురు ధర 59 డాలర్లు ఉండేది. ప్రస్తుతం ముడి చమురు ధర గణనీయంగా పెరిగింది. ఒకానొక సమయంలో బ్యారల్ సుమారు 120 డాలర్లకు ఎగిసింది. గల్ఫ్‌లోని ప్రముఖ చమురు ఉత్పత్తిదారులు ఉత్పత్తిని తగ్గించడంతో.. ప్రస్తుతం చైనా, భారత్ వంటి ముఖ్యమైన మార్కెట్లకు రష్యా మరింత ఎక్కువగా ఎగుమతి చేసే అవకాశం ఉంది. "గతంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకుండా అమెరికా భారత్‌ను అడ్డుకుంది. కానీ, ప్రస్తుతం సంక్షోభంతో భారత్‌కు కాస్త ఉపశమనాన్ని కల్పిస్తూ.. మళ్లీ రష్యా చమురు కొనుగోలుకు అనుమతిచ్చింది. కనీసం వచ్చే నెల వరకు ఈ కొనుగోళ్లు కొనసాగవచ్చు ' అని గ్లోబల్ ఎనర్జీ, కమోడిటీ మార్కెట్ ఇంటెలిజెన్స్ కంపెనీ ఆర్గస్ చీఫ్ ఎకనామిస్ట్ డేవిడ్ ఫైఫె చెప్పారు. ఈ సమస్యల నుంచి కొంత బయటపడేందుకు రష్యా చమురుపై ఆంక్షలను సడలించాలని ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి. ఇరాన్ యుద్ధం వల్ల చైనాపై పడే ప్రభావం ఏ మేర ఉంటుందో ఇంకా చూడాల్సి ఉంది. చైనా ముడిచమురు దిగుమతుల్లో కేవలం 12 శాతం మాత్రమే ఇరాన్ నుంచి వస్తుందని సెంటర్ ఆన్ గ్లోబల్ ఎనర్జీ పాలసీ తెలిపింది. పైగా, చైనాలో కొన్ని నెలలకు సరిపడా చమురు సరఫరాలున్నాయి. ఆ తర్వాత తేలికగా రష్యా సాయాన్ని కూడా చైనా కోరుతుండొచ్చు. అయితే యుద్ధం వల్ల, చైనా "ఎగుమతుల ఆధారిత పరిశ్రమల రంగం" ప్రభావితం చెందవచ్చని ఫైఫె తెలిపారు. ప్రాపర్టీ ధరలు పడిపోవడం, దేశీయ వ్యయం తగ్గిపోవడంతో సతమతమవుతున్న చైనా ఆర్థిక వ్యవస్థకు చోదకశక్తిగా పనిచేసేది, ఆ దేశ జీడీపీలో 20శాతం వాటా ఉన్న ఎగుమతులే. హార్ముజ్ జలసంధిలో సముద్ర రవాణాకు నెలకొన్న అంతరాయం చైనాకు అంత పెద్ద సమస్య కాకపోవచ్చు. కానీ, చైనా ఉత్పత్తులు పశ్చిమానికి వెళ్లేందుకు అట్లాంటిక్ చేరుకోవడం క్లిష్టంగా మారవచ్చు. మరోవైపు, ఆసియా, యూరప్, ఆఫ్రికాలను కలిపే అరేబియన్ ద్వీపకల్పంలోని బాబ్ ఎల్-మాండెబ్ జలసంధిలో కూడా ఇరాన్ అండదండలున్న హౌతీలు దాడులు చేస్తున్నారు." ఇరాన్‌పై యుద్ధంలో చైనాకు దౌత్య అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. అమెరికాకు సమతూకంగా తనను తాను నిలబెట్టుకునేందుకు ఇది ప్రయత్నిస్తుంది" అని యూకే రాయల్ యునైటెడ్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఫిలిప్ షెట్లర్ జోన్స్ చెప్పారు. మధ్య ప్రాచ్యంలోని చమురు, గ్యాస్‌పై ఎక్కువగా ఆధారపడ్డ ఆగ్నేయాసియా దేశాలు ఈ యుద్ధంతో ఎక్కువగా ప్రభావితమవుతాయి. కొన్ని ఇప్పటికే కఠినమైన చర్యలు తీసుకోవడం ప్రారంభించాయి. వీలైనంత త్వరగా ఆర్థిక ప్రభావాన్ని తగ్గించుకోవాలని చూస్తున్నాయి. వియత్నాంలో ఈ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి డీజిల్ ధర 60 శాతం పెరిగింది. వీలైతే ప్రతి ఒక్కరూ ఇళ్ల నుంచే పనిచేయాలని ప్రభుత్వం ఆదేశిస్తోంది. మధ్య ప్రాచ్యం నుంచి ముడిచమురు దిగుమతులపైనే 95 శాతం ఆధారపడ్డ ఫిలిప్పీన్స్‌లో ఎమర్జెన్సీ సేవల్లో పనిచేసే వారు మినహాయించి ప్రభుత్వ రంగ ఉద్యోగులు ప్రస్తుతం వారానికి నాలుగు రోజులే పనిచేస్తున్నారు. పాకిస్తాన్‌లో కూడా ఇదే రకమైన ఆంక్షలను ప్రవేశపెట్టారు. వీలైనప్పుడల్లా వర్క్ ఫ్రమ్ హోమ్ ఆదేశాలను జారీ చేస్తున్నారు. యూనివర్సిటీ తరగతులన్నీ ఆన్‌లైన్‌లోకి మారాయి. యుద్ధభయంతో భారీ కొనుగోళ్ల కారణంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇబ్బంది పడుతోంది. పెట్రోల్ బంకుల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. దీంతో, కార్లకు రోజుకు 10 లీటర్లు, మోటార్‌సైకిళ్లకు కేవలం రెండు లీటర్లు మాత్రమే ఇచ్చేలా పలు నిర్ణయాలను ప్రకటించింది.

# పాపం... బాబు..

తిరుపతి, ,: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పుంగనూరు నియోజకవర్గ పాలిటిక్స్ సమ్‌థింగ్ స్పెషల్. వైసీపీ మాజీ మంత్రి, ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫ్యామిలీదే అక్కడ హవా. 2009 నుంచి పుంగనూరులో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న పెద్దిరెడ్డి దూకుడుకు బ్రేకులు వేసేందుకు టీడీపీ అనేక ఎత్తులు వేసింది. 2024 ఎన్నికల్లో స్పెషల్‌గా టార్గెట్ చేసినా, ఆయన విజయాన్ని మాత్రం టీడీపీ ఆపలేకపోయిందన్న చర్చ ఉంది. గత ఎలక్షన్స్‌లో పెద్దిరెడ్డి చేతిలో టీడీపీ నేత చల్లా బాబు ఓటమి పాలయ్యారు. ఎమ్మెల్యేగా ఓడినా..రాష్ట్రంలో అధికారం రావడంతో ఇక తిరుగుండదని భావించారట చల్లా బాబు. ఎన్నో సవాళ్లను ఫేస్ చేస్తూ దాడులు, కేసుల పాలయ్యాయని వాపోతున్నారట. 2023లో టీడీపీ అధినేత చంద్రబాబు పుంగనూరు పర్యటనలో జరిగిన విధ్వంసంలో నమోదైన నాలుగు కేసుల్లో నిందితుడిగా చల్లా బాబు కడప సెంట్రల్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. కొంతకాలం అజ్ఞాతంలో ఉండాల్సిన పరిస్థితిని కూడా ఆయన ఎదుర్కొన్నారట. 2024 ఎన్నికల్లో పుంగనూరు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి పెద్దిరెడ్డిని ఓడించలేక పోయినా..ఆయన మెజారిటీని భారీగా తగ్గించారు చల్లా బాబు.

ఇలా ప్రతిపక్షంలో ప్రత్యర్థి పార్టీకి టార్గెట్‌గా మారిన చల్లాబాబుకు ఇప్పుడు అధికారం వచ్చాక ప్రయారిటీ దక్కట్లేదట. పవర్‌లోకి వచ్చిన తొలినాళ్లలో కాస్త దూకుడు ప్రదర్శించి హంగామా చేసినా ఇప్పుడు స్పీడు తగ్గించాల్సి వస్తోందట. ఇందుకు ప్రధాన కారణం సొంత పార్టీలోనే కొందరు ఆయన హడావుడికి అడ్డంకులు సృష్టిస్తున్నారట. పుంగనూరు టీడీపీ ఇంచార్జ్‌గా భారీ కాన్వాయ్‌తో..చల్లా బాబు చేస్తున్న హడావుడిని కొందరు సొంత పార్టీ నేతలే డైజెస్ట్ చేసుకోలేకపోతున్నారట. టీడీపీలోనే ఒక వర్గం ఆయన్ను టార్గెట్ చేసి..హైకమాండ్ దగ్గర ఆయన పరపతిని తగ్గించే ప్రయత్నం చేస్తోందట. ఇది చల్లా బాబుకు ఇబ్బందిగా మారిందంటున్నారు. ఆయన అనుచరుల హడావుడిపైనా అధిష్టానానికి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో చల్లా బాబు పవర్‌కు బ్రేకులు వేసినట్లైందట. దీంతో చల్లాబాబు కూడా దూకుడును తగ్గించారట. జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో సన్నిహితంగా ఉంటూ పుంగనూరులో మరింత బలపడాలనుకుంటున్న చల్లాబాబుకు సొంత పార్టీ నేతల పెడుతున్న ఇబ్బందులు హెడెక్‌గా మారాయట. నామినేటెడ్ పదవుల విషయంలో కూడా ఆయన వర్గానికి ఇంపార్టెన్స్ దక్కకపోవడంతో చల్లాబాబు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారట. టీడీపీ అధికారంలోకి వస్తే తమ నాయకుడికి ప్రాధాన్యత ఉంటుందని భావించిన చల్లా అనుచరులు, టీడీపీ క్యాడర్ కూడా నిరాశ చెందుతుందట. పుంగనూరులో చల్లా బాబును వ్యతిరేకిస్తున్న ఒక వర్గం..హైకమాండ్‌కు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేస్తుందట. పుంగనూరులో చల్లాబాబు దూకుడుతో పార్టీ బలపడిందన్న అభిప్రాయం క్యాడర్‌లో ఉన్నా..ఆయనకు దక్కని ప్రాధాన్యత గురించే ఇప్పుడు ఎక్కువగా చర్చ జరుగుతోందట. దీంతో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ నుంచి, అధికారంలోకి వచ్చాక సొంత పార్టీలోని ఒక వర్గానికి టార్గెట్‌గా మారి చల్లా బాబు పొలిటికల్ ట్రబుల్స్ ఫేస్ చేస్తున్నారట.

# స్పీడ్ పోస్టు సర్వీస్‌లో పెను మార్పులు




పోస్టాఫీసు స్పీడ్ పోస్టు సర్వీస్ లో పెను మార్పులు తీసుకొచ్చింది. సర్వీస్ ఛార్జీలను పెంచింది. డెలివరీ విధానంలో కూడా మార్పులు చేసింది. ఓటీపీ, ఎస్ఎంఎస్ ద్వారా డెలివరీ చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోనుంది. ఈ మార్పులు అక్టోబర్ 1నుంచి అమలులోకి రానున్నాయి. పోస్టల్ డిపార్ట్ మెంట్ 1986లో స్పీడ్ పోస్ట్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. స్పీడ్ పోస్టు ద్వారా అందించే లెటర్లు, ఇతర సమాచారం పత్రాలును అందించడంలో కొత్త ఫీచర్లను ప్రవేశపెట్టినట్లు పోస్టల శాఖ ప్రకటించింది. ప్రైవేట్ కొరియర్ కంపెనీలకు ధీటుగా పోస్టల్ డిపార్ట్ మెంట్ తన సేవలను అందిస్తోంది. అందులో భాగంగా స్పీడ్ పోస్ట్ టారిఫ్‌లను చివరిసారిగా 2012 లో సవరించారు. తాజాగా పెరుగుతున్న ఖర్చులు, నిర్వహణ భారం నుంచి వెసులుబాటు పొందేందుకు కొత్తగా సర్వీస్ ఛార్జీలను సవరించింది. స్పీడ్ పోస్ట్ (పత్రాలు/పార్శిల్‌లు)

కోసం రిజిస్ట్రేషన్ అందుబాటులోకి తెచ్చారు. చిరునామాదారునికి లేదా వారి అధీకృత ప్రతినిధికి మాత్రమే డెలివరీ చేయనున్నారు. చిరునామాదారులు ఓటీపీని ధృవీకరించిన తర్వాత మాత్రమే స్పీడ్ పోస్టును డెలివరీ చేస్తారు. విద్యార్థులకు టారిఫ్‌పై10శాతం మినహాయింపు ఇవ్వనున్నారు. ఎస్ఎంఎస్ ద్వారా వినియోగదారులు డెలివరీ సంబంధిత సమాచారాన్ని చేరవేయనున్నారు. వినియోగదారులకు ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం కూడా అందించనున్నారు. రియల్ టైమ్ డెలివరీ అప్‌డేట్‌ను కూడా తెలుసుకోవచ్చు.

# 5 వేల కోట్ల కోసం 42 ఎకరాల భూమి అమ్మకం



హైదరాబాద్: హైదరాబాద్‌లో మరోసారి భూములు వేలం వేయడానికి తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. మూసాపేట, బంజారాహిల్స్, కొండాపూర్‌లో మొత్తం 42 ఎకరాలను వేలం వేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీని ద్వారా సుమారు రూ. 5 వేల కోట్లు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. దీనికి సంబంధించి హెచ్ఎండీఏ ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. అయితే గతంలో హైదరాబాద్‌లో జరిగిన భూముల వేలాల్లో రికార్డు ధరలు పలికాయి. దీంతో ఈసారి కూడా భారీ స్పందన వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో మరోసారి భూములు వేలం వేయడానికి సిద్ధమవుతోంది. మొత్తం 42 ఎకరాల భూమి వేలం వేయాలని నిర్ణయించింది. దీని ద్వారా దాదాపు రూ. 5 వేల కోట్లు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. కాగా, భాగ్యనగరంలో భూములు వేలం వేసిన ప్రతిసారి రికార్డు ధరలు పలుకుతున్నాయి. ఇటీవల కోకాపేటలో ఎకరం రూ. 151 కోట్లు పలికింది. అంతకుముందు రాయదుర్గంలో జరిగిన వేలంలో ఎకరం ఏకంగా రూ. 177 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. ఈ తరుణంలో త్వరలో జరగబోయే వేలంలో ఎకరం ఎంత పలుకుతుంది అనేది ఆసక్తిగా మారింది.మూసాపేటలో 14 ఎకరాలు, బంజారాహిల్స్‌లో 8.37 ఎకరాలు, కొండాపూర్‌లో 20 ఎకరాల వేలం వేయడానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) కసరత్తు చేస్తోంది. దాదాపు రెండు నెలల క్రితం కోకాపేటలో భూములు వేలం వేసినప్పుడే.. మూసాపేటలో భూములను కూడా విక్రయించాలనిలని ప్రభుత్వం భావించింది. అయితే భూములు వేలం వేయొద్దంటూ స్థానికులు, ప్రజాప్రతినిధుల నుంచి వ్యతిరేకత రావడం వల్ల.. ప్రభుత్వం వెనక్కి తగ్గింది. కాగా, ఆ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో మరోసారి ఈ భూముల వేలం మరోసారి తెరపైకి వచ్చింది. ఆ నివేదికను పరిశీలించిన ప్రభుత్వం.. స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చలు జరిపి భూములను వేలం వేసేందుకు ఆమోదం తెలిపింది.బంజారా హిల్స్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సుమారు 15 ఎకరాల వరకు ఉన్న భూమి.. చాలా వరకు కబ్జాకు గురైంది. ప్రభుత్వ స్థలంలోకి నిర్మాణాలు చొచ్చుకొచ్చాయి.

దీంతో కొండ ప్రాంతాన్ని పక్కకు పెట్టి.. 8.37 ఎకరాలను విక్రయించాలని ప్రభుత్వం భావించింది. కొండాపూర్‌లో 20 ఎకరాలు, మూసాపేటలోని 14 ఎకరాలు కలిపి మొత్తం 42 ఎకరాలను ఆన్‌లైన్‌లో వేలం వేసేందుకు హెచ్ఎండీఏ కసరత్తు చేస్తోంది.మరోవైపు, హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోంది. భారత్‌లోని టాప్ నగరాలతో పోటీ పడుతూ అత్యంత నివాసయోగ్యమైన ప్రాంతంగా గుర్తింపు పొందుతోంది. మౌలిక సదుపాయాలు, మానవవనరులు పుష్కలంగా ఉండటంతో.. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను ప్రారంభించడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారీ నిర్మాణ ప్రాజెక్టులు చేపట్టాలనుకునే సంస్థలకు భూములు దొరకడం కష్టంగా మారింది. ప్రైవేటు స్థలాలు వివిధ ప్రాంతాల్లో ఉన్నా.. విక్రయించడానికి యజమానులు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో గతంలో టీజీఐఐసీ, హెచ్ఎండీఏలు వేలం వేసిన భూములకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మూసాపేట, బంజారాహిల్స్, కొండాపూర్‌లో కూడా అలాంటి రెస్పాన్స్ వచ్చి.. రూ. 5 వేల కోట్ల టార్గెట్ చేరుకుంటామని ప్రభుత్వం భావిస్తోంది.

# తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు..?

## 42 ఎకరాల భూమి

విజయవాడ, : హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన కొండాపూర్ ప్రాంతంలో గల 42 ఎకరాల భూమి ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టింది. సుమారు 4,000 కోట్ల రూపాయల విలువ చేసే ఈ భూమిపై తమకే అధికారం ఉందంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయడంతో ఈ వివాదం సరికొత్త మలుపు తిరిగింది. కర్నూలు కేంద్రంగా పనిచేసే బాలసాయిబాబా సెంట్రల్ ట్రస్ట్ కు చెందిన ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేయడం సంచలనంగా మారింది.ఈ వివాదానికి మూలాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనే ఉన్నాయి. కర్నూలు జిల్లా కేంద్రంగా బాలసాయిబాబా సెంట్రల్ ట్రస్ట్ రిజిస్టర్ అయింది. ఈ ట్రస్ట్‌కు కొండాపూర్‌లోని సర్వే నంబర్లు 105 నుంచి 108 వరకు సుమారు 42.03 ఎకరాల భూమి ఉంది. 2005లో అప్పటి ప్రభుత్వం జీఓ 2065 ద్వారా ఈ యూఎల్‌సీ మిగులు భూములను ట్రస్ట్‌కు క్రమబద్ధీకరించింది. బాలసాయిబాబా మరణం తర్వాత ట్రస్ట్ నిర్వహణ బాధ్యతలను ఏపీ దేవాదాయ శాఖ చేపట్టింది. కర్నూలు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారిని ఈ ట్రస్ట్‌కు అధికారిగా నియమించారు.ఈ వివాదంలో ప్రైవేటు సంస్థ అయిన భూపతి ఎస్టేట్స్ ప్రవేశించడంతో సమస్య సంక్లిష్టంగా మారింది. 2023లో తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ రికార్డులలో మార్పులు చేస్తూ, ట్రస్ట్ పేరుకు బదులుగా 'భూపతి ఎస్టేట్స్' పేరును చేర్చింది. బాలసాయి బాబా ట్రస్ట్ భూములను ఈ ప్రైవేటు సంస్థకు అప్పగించడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. తమకు సమాచారం ఇవ్వకుండా, ఏపీ పరిధిలో ఉన్న ట్రస్ట్ భూములను తెలంగాణ ప్రభుత్వం ఎలా బదలాయిస్తుందని ఏపీ దేవాదాయ శాఖ ప్రశ్నిస్తోంది. ఈ క్రమబద్ధీకరణ చెల్లదని, తెలంగాణ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది.తమ్మనబోయిన సంతోష్ కుమార్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిల్ పై విచారణ సందర్భంగా ఏపీ దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ కీలకమైన కౌంటర్ దాఖలు చేశారు. ఈ ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ చట్టం కింద ఏపీలో రిజిస్టర్ అయింది. కాబట్టి దాని ఆస్తుల నిర్వహణ ఏపీ దేవాదాయ శాఖ పరిధిలోకే వస్తుంది. రాష్ట్ర విభజన తర్వాత ఆయా రాష్ట్రాల్లోని భూములు ఆ రాష్ట్రాలకే చెందుతాయన్న నియమం ఉన్నప్పటికీ, ఒక రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలోని ట్రస్ట్ ఆస్తులను మరో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు ఎలా కట్టబెడుతుందని ఏపీ ప్రశ్నిస్తోంది. ఈ భూములపై తెలంగాణకు ఎలాంటి పరిపాలనాపరమైన అధికారం లేదని ఏపీ తేల్చి చెప్పింది.తెలంగాణ ప్రభుత్వం ఈ భూములు తమ భౌగోళిక పరిధిలో ఉన్నాయని, స్థానిక రెవెన్యూ నిబంధనల ప్రకారమే మార్పులు జరిగాయని భావిస్తోంది. అయితే, ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్‌పై తెలంగాణ ప్రభుత్వం తన తదుపరి వాదనలను కోర్టులో వినిపించాల్సి ఉంది. గతంలో కొందరు పిటిషన్లు వేసి ఉపసంహరించుకోవడం వెనుక భారీ కుట్ర దాగి ఉందని ఏపీ ప్రభుత్వం ఆరోపిస్తుండటంతో, ఈ వ్యవహారం మరింత ముదిరేలా కనిపిస్తోంది.4,000 కోట్ల విలువైన భూమి కావడం, ఇందులో ఒక ఆధ్యాత్మిక ట్రస్ట్, ప్రైవేటు రియల్ ఎస్టేట్ సంస్థలు భాగస్వామ్యం కావడంతో ఈ కేసు తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠ రేపుతోంది. హైకోర్టు ఇచ్చే తీర్పు రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఆస్తుల పంపకాల వివాదాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

# కార్యకర్తలు సరే... లీడర్లు ఏరీ..?




కడప, : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్ని లక్ష్యంగా చేసుకుని తన వ్యూహాలను పునర్వ్యవస్థీకరించుకునే ప్రయత్నంలో ఉంది. ప్రధానంగా ప్రజల మధ్యకు వెళ్లడం, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం, వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడం అన్నదే పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే ఈ లక్ష్యాలు కార్యరూపం దాల్చడంలో మాత్రం స్పష్టత కొరవడినట్టు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పార్టీ నిర్ణయించినప్పటికీ, ఆ ఉద్యమాలు పరిమిత స్థాయిలోనే కొనసాగుతున్నాయి. ఎక్కువగా కార్యకర్తలు, స్థానిక నాయకులకే ఈ బాధ్యతలు అప్పగించడంతో ప్రజల్లోకి బలమైన సంకేతం వెళ్లడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దాదాపు గత ఇరవై నెలలుగా పార్టీ చేపట్టిన పలు కార్యక్రమాల్లో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం గమనార్హం. అంతేకాదు, ఆయనకు సన్నిహితుడిగా భావించే సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ఈ కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించలేదు.ఈ పరిస్థితుల్లో పార్టీ పోరాటాలు కేవలం కార్యకర్తల స్థాయికే పరిమితమయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల మధ్యకు వస్తానని జగన్మోహన్ రెడ్డి గతంలో రెండు సార్లు తేదీలు ఇచ్చారన్న ప్రచారంజరిగింది. గత ఏడాది జూలై నెలలో ప్రజల్ని కలుస్తానని చెప్పినా, అది కేవలం కొద్ది సమయం పర్యటనకే పరిమితమైంది. ఆ తర్వాత ఈ ఏడాది జనవరి నుంచి విస్తృతంగా ప్రజల్లోకి వస్తానన్న మాట కూడా వాయిదా పడింది.

తాజాగా పార్టీ వర్గాల్లో పాదయాత్రే తుది నిర్ణయం అన్న చర్చ నడుస్తోంది.అయితే ఈ పాదయాత్ర ఎప్పుడు అనే దానిపై స్పష్టత లేదు. పార్టీ నాయకుల మాటల్లో చెప్పాలంటే 2027 లేదా 2028 వరకూ దీనికి ముహూర్తం ఉండకపోవచ్చని అంటున్నారు. ఇప్పుడే పాదయాత్ర చేపట్టినా ఎన్నికలకు ఇంకా సమయం ఎక్కువగా ఉండటంతోదాని ప్రభావం తగ్గిపోతుందనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకుంటున్నారని సమాచారం. అందుకే ఎన్నికలకు ఒకటి లేదా రెండుసంవత్సరాల ముందు మాత్రమే పాదయాత్ర ప్రారంభించే యోచనలో ఉన్నారని చెబుతున్నారు .ఇదిలా ఉండగా, మధ్యలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు , కార్పొరేషన్ ఎన్నికలు పార్టీకి కీలకంగా మారనున్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ ఎలా ముందుకు సాగుతుంది, ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తుందన్నది పెద్ద ప్రశ్నగా మారింది. పైగా జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై కూడా చర్చ సాగుతోంది. ఆయన మోకాళ్ల సమస్యతో పాటు నడుము నొప్పితో బాధపడుతున్నారని ప్రచారం ఉంది. బహిరంగంగా చెప్పకపోయినా, గత కొన్నేళ్లుగా ఆయన వ్యవహార శైలిని గమనిస్తే ఆరోగ్య ఇబ్బందులు ప్రభావం చూపుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది

# సంపన్నుల సంపద భయం!

**తమ పై పన్నులేయాలంటూ బహిరంగ లేఖ**
**కార్పొరేట్ల నుండి దావోస్‌లో సంతకాల సేకరణ**
**వెబ్‌సైట్ పెట్టి ప్రచారం**




'సంపద ఒక వైపు కేంద్రీకృతమయ్యే కొద్దీ మరోవైపు పేదరికం, అభద్రత, పేదరికం పెరుగుతాయి. ఈ ప్రక్రియ కార్మిక వర్గంలో అశాంతి, ఆగ్రహం, విప్లవ చైతన్యాన్ని పెంచుతుంది' కొన్ని వందల సంవత్సరాల క్రితం కారల్ మార్క్స్ చెప్పిన మాట ఇది! సరళీకరణ ఆర్థిక విధానల ఫలితంగా మన దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ప్రస్తుతం పెరుగుతున్న అంతరాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.శతకోటీశ్వరుల సంపద అనూహ్యంగా పెరుగుతుండగా, సామాన్యుల రోజువారీ జీవనం కూడా కష్టమవుతున్న పరిస్థితులు చూస్తున్నాం. ఈ పరిస్థితి సంపన్నుల్లో సైతం ఆందోళనకు దారి తీస్తోందా? కార్మికవర్గం జీవన భద్రతను కూడా కోల్పోతే తిరుగుబాటు అనివార్యమన్న మార్క్స్ చెప్పిన మాట వారిని భయపెడుతోందా? దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరైన కొందరు శతకోటీశ్వర్లు తమపై తక్షణమే సంపద పన్ను విధించాలంటూ వివిధ దేశాల ప్రభుత్వాలను కోరుతూ విడుదల చేసిన బహిరంగ లేఖ ఇటువంటి అనుమానాలనే కలిగిస్తోంది. 24 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 400 మంది సంపన్నులు ఆ లేఖపై సంతకాలు చేశారు. అంతటితో ఆగకుండా 'టైమ్ టు విన్ ' పేరిట ఒక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న శతకోటీశ్వరు లను సంతకాలు చేయాలని కోరుతున్నారు. సంపద పన్నును విధించాలన్న డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోని విషయం తెలిసిందే. తాజాగా విడుదలైన లేఖపై సైతం మన దేశానికి చెందిన శత కోటీశ్వరులు ఎవ్వరూ సంతకాలు చేయకపోవడం గమనార్హం.

లేఖలో ఏముంది?: 'దావోస్‌కు హాజరైన మిత్రులారా×మనందరికీ ఇది గెలిచే సమయం' అన్న పేరుతో ఈ లేఖ విడులైంది. 'అత్యంత ధనికులు, మిగిలిన వారి మధ్య అంతరం రోజురోజుకి పెరుగుతోంది. పొరుగనే ఉన్న కాలనీల నుండి దేశాల వరకు ఈ చీలిక విస్తరించింది. ప్రపంచంలోని అత్యంత ధనికులపై ఒక్కశాతం మంది 95 శాతం మంది జనాభ వద్ద ఉన్న సంపద కన్నా ఎక్కువ పోగేసుకున్నారు. ఈ కొద్దిమంది ప్రజాస్వామ్యాలను కొనుగోలు చేశారు. ప్రభుత్వాలను ఆధీనంలోకి తీసుకున్నారు. మీడియా గొంతు నొక్కారు. సాంకేతికత, ఆవిష్కరణలపై పట్టు సాధించారు. పేదరికం, సామాజిక వెలివేతను మరింతగా పెంచుతున్నారు. మా లాంటి కొద్ది మంది వద్ద పోగుపడుతున్న సంపద సమాజాన్ని ప్రమాదపు అంచున నిలిపిందన్న దానిలో సందేహమే లేదు. అధిక సంపద కొద్ది మందికి అతి నియంత్రణకు అవకాశం ఇచ్చింది. అది మన భద్రమైన భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతొంది. ఇప్పుడు ఆ నియంత్రణకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చేసింది. అత్యంత ధనికులపైన అంటే మాపైన పన్ను వేయండి. ఇది ప్రజాస్వామ్యాన్ని తిరిగి పొందడానికి దోహద పడుతుంది.' అని లేఖలో వారు పేర్కొన్నారు.

# ఏపీలో కొత్త పార్టీలు


విజయవాడ, : ఏపీలో కొత్త పార్టీలు రానున్నాయా? ఆ స్పేస్ ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం ఏపీలో ప్రాంతీయ పార్టీల హవా నడుస్తోంది. జాతీయ పార్టీల ప్రభావం అంతంత మాత్రమే. అధికార టిడిపి, జనసేనలు ప్రాంతీయ పార్టీలు. వాటితో అధికారం పంచుకున్న బిజెపి జాతీయ పార్టీ. మరో ప్రతిపక్ష పార్టీగా వైసీపీ ఉంది. అది సైతం ప్రాంతీయ పార్టీ. ఇంకా చిన్నచితకా పార్టీలు ఉండనే ఉన్నాయి. అయితే ఇప్పుడు ప్రాంతీయ పార్టీల ఏర్పాటు అంశం అనేది హాట్ టాపిక్ అవుతోంది. ప్రధానంగా ఏబీ వెంకటేశ్వరరావు, విజయసాయిరెడ్డి, షర్మిలాలు కొత్త పార్టీలు పెడతారని ప్రచారం నడుస్తోంది. అయితే ఈ ముగ్గురు పార్టీలు పెడితే ఎవరికి నష్టం అంటే మాత్రం..

కచ్చితంగా జగన్మోహన్ రెడ్డికి. అయితే ఆ ముగ్గురు టార్గెట్ సైతం జగన్మోహన్ రెడ్డి పార్టీ అని తెలుస్తోంది. వారి పార్టీల ఏర్పాటు వెనుక కూడా ఒక రకమైన వ్యూహం ఉన్నట్లు సమాచారం. అయితే వారి పార్టీ ప్రకటన నేరుగా లేదు కానీ ప్రచారం మాత్రం జరుగుతోంది.ఏబీ వెంకటేశ్వరరావుజగన్మోహన్ రెడ్డి సర్కార్ బాధిత అధికారి. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి సర్కార్లు ఆయన ఇంటలిజెన్స్ అధికారిగా పనిచేశారు. అప్పట్లో వైసీపీ ఎమ్మెల్యేలు చాలామంది టీడీపీలో చేరారు. ఆ సమయంలో నిఘా అధిపతిగా ఉన్న ఆయన టిడిపికి అనుకూలంగా పనిచేశారన్న అనుమానం జగన్ లో ఉండేది. అందుకే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాధితుడిగా మారారు ఏబీ వెంకటేశ్వరరావు. ఈ రాష్ట్రానికి డిజిపి కావాల్సిన అధికారి లూప్ హోల్స్ లో ఉండిపోయారు. ప్రమోషన్ పొందిన నాడే పదవీ విరమణ చేశారు. అయితే ఇంతటి మూల్యాన్ని చెల్లించుకున్న తనకు తెలుగుదేశం అధికారంలోకి వస్తే మంచి గుర్తింపు ఉంటుందని భావించారు. అయితే తన ఆలోచనకు తగ్గట్టు టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గుర్తింపు, పదవి దక్కలేదు. పైగా తాను ఆశించినట్టు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి ట్రీట్మెంట్ ఇవ్వడం లేదన్న ఆవేదన ఉంది. మరోవైపు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సైతం తనకు ఇబ్బందులు ఉన్నాయి. అందుకే ఆయన కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తానని ఇటీవల ప్రకటించారు.మరోవైపు విజయసాయిరెడ్డికొత్త పార్టీ పెడతారన్న ప్రచారం నడుస్తోంది. ఏడాది కిందట ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. రాజ్యసభ సభ్యత్వంతో పార్టీకి కూడా రాజీనామా చేశారు. ఇకనుంచి వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు.. అయితే ఆయన రూటు మార్చినట్టు కనిపిస్తున్నారు. ఇటీవల నిత్యం జగన్ కోటరిని టార్గెట్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో రెడ్డి సామాజిక వర్గాన్ని ఆకర్షించే వీలుగా ఒక కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. దీని వెనుక తెలుగుదేశం హస్తం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి రెడ్డి సామాజిక వర్గం మద్దతు జగన్మోహన్ రెడ్డికి దక్కకుండా విజయసాయిరెడ్డి తో పార్టీని ఏర్పాటు చేయిస్తున్నారన్న ప్రచారం మాత్రం జరుగుతోంది.వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారని కూడా టాక్ నడుస్తోంది. తెలంగాణలో తన తండ్రి పేరిట పార్టీ ఏర్పాటు చేసిన షర్మిల అక్కడ నడపలేకపోయారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ పగ్గాలు అందుకున్నారు. సోదరుడు జగన్తో వచ్చిన విభేదాలతో ఆయనను అధికారం నుంచి దూరం చేయాలని చూసారు.

ఆ విషయంలో సక్సెస్ అయిన ఏపీలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కాలేదు. అందుకే కాంగ్రెస్ అధినాయకత్వం షర్మిలను తప్పిస్తుందన్న ప్రచారం నడుస్తోంది. ఈ తరుణంలో ఆమె ప్రత్యేక రాయలసీమ సాధన కోసం ఒక పార్టీని ఏర్పాటు చేస్తారని టాక్ నడుస్తోంది. ఇటీవల రాజకీయంగా యాక్టివిటీస్ తగ్గించారు షర్మిల.

అందుకే ఈ ప్రచారం మరింతగా సాగుతోంది. అయితే వీరు రాజకీయ పార్టీలు ఏర్పాటు చేస్తారు అనేది ఒక్క ప్రచారం మాత్రమే. వారు పార్టీలు ఏర్పాటు చేస్తే మాత్రం అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది కలిగించే విషయమే.

# వెడ్డింగ్ హబ్ గా తిరుపతి



తిరుపతి, : కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తులు భావించే వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల లో వివాహం చేసుకోవడం అత్యంత పవిత్రమని చాలామంది విశ్వసిస్తారు. ఆ పవిత్ర వాతావరణంలో కొత్త జీవితం ప్రారంభిస్తే దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఆరోగ్యంగా సాగుతుందని భక్తుల నమ్మకం. ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం కావడంతో, అక్కడి ఆధ్యాత్మిక వాతావరణం వివాహ జీవితానికి శుభకారకమని భావిస్తారు. ఏడుకొండల వాడి సన్నిధిలో జరిగే పెళ్లిని ఎంతో పవిత్రంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు గౌరవిస్తారు.ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తిరుమల?తిరుపతి ప్రాంతాన్ని వివాహాల కోసం ప్రత్యేక గమ్యస్థానంగా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా తన స్వగ్రామం నారావారిపల్లె కు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతిని వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే దిశగా అధికారులకు సూచనలు చేసినట్లు తెలుస్తోంది.ముఖ్యమంత్రి ఆదేశాలతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, పర్యాటక శాఖ కలిసి ప్రత్యేక ప్యాకేజీపై కసరత్తు చేస్తున్నారని సమాచారం. ప్రస్తుతం తిరుమలలో ఏటా సుమారు పదిహేను వేల నుంచి ఇరవై వేల వరకు వివాహాలు జరుగుతున్నాయి. శుభ ముహూర్తాలు ఉన్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. తిరుపతి , తిరుచానూరు ప్రాంతాల్లో జరిగే పెళ్లిళ్లు వీటికి అదనమే.ఇప్పటికే టీటీడీ వివాహాలు చేసుకునే జంటలకు కొన్ని సౌకర్యాలు అందిస్తోంది.

'కళ్యాణ వేదిక' లో వివాహం చేసుకున్న వారికి ప్రత్యేక దర్శన అవకాశం, ఆశీర్వచన కార్యక్రమం, ప్రసాదాల పంపిణీ వంటి సదుపాయాలు ఉన్నాయి. అయితే ఈ వేదికలో ఆర్భాటాలకు అవకాశం తక్కువగా ఉండటంతో, కొందరు భక్తులు కొండపై ఉన్న ప్రైవేటు మఠాలు, సత్రాలు లేదా దిగువ ప్రాంతాల్లోని కల్యాణ మండపాలను ఎంచుకుంటున్నారు. తొండవాడ , శ్రీనివాసమంగాపురం వంటి ప్రాంతాలు కూడా పెళ్లిళ్లకు ప్రాధాన్యం పొందుతున్నాయి. అయితే ఈ విధంగా ఇతర చోట్ల వివాహాలు చేసుకునే వారికి ఇప్పటివరకు ప్రత్యేక దర్శన సౌకర్యాలు లేకపోవడం వల్ల భక్తుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ అంశం ప్రభుత్వ దృష్టికి రావడంతో, ఇకపై కళ్యాణ వేదిక వెలుపల పెళ్లి చేసుకున్నా కూడా శ్రీవారి దర్శనం, ఆశీర్వచనం, ప్రసాదాలు అందించే విధంగా కొత్త విధానం తీసుకురావాలని యోచిస్తోంది.వివాహ వేదిక అలంకరణ, భోజన ఏర్పాట్లు, రవాణా, వసతి వంటి సేవలను ప్రైవేటు సర్వీసు ప్రొవైడర్లకు అప్పగించి, ప్రభుత్వ పర్యవేక్షణలో ప్యాకేజీగా అందించా లని ప్రతిపాదనలు రూపొం దిస్తున్నారు. దీని వల్ల పెళ్లి చేసుకునే వారికి సౌలభ్యం కలగడంతో పాటు, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలుపితే, తిరుమల?తిరుపతి ప్రాంతం ఆధ్యాత్మికతతో పాటు వివాహాల కోసం కూడా దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# వరుస ఫ్లాప్స్ తర్వాత రామ్ కొత్త ప్రయోగం



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని వరుస పరాజయాలతో సతమతమవుతున్నప్పటికీ, మళ్లీ బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటాలని గట్టి నిర్ణయంతో ముందుకెళ్తున్నారు. ఇటీవల భారీ అంచనాల మధ్య విడుదలైన 'డబుల్ ఇస్మార్ట్', 'ఆంధ్ర కింగ్' వంటి చిత్రాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో, తన తదుపరి సినిమాల విషయంలో రామ్ మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటి వరకు చేసిన రొటీన్ మాస్ సినిమాలకు భిన్నంగా, కొత్తదనం ఉన్న కథలను ఎంపిక చేసుకుంటూ సక్సెస్ ట్రాక్‌లోకి తిరిగి రావాలని రామ్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ సెన్సేషనల్ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. విశేషమేమిటంటే, ఈ సినిమాను ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ వద్ద శిష్యరికం చేసిన ఓ అసిస్టెంట్ డైరెక్టర్ తెరకెక్కించబోతున్నాడని సమాచారం. లోకేష్ సినిమాలకు ప్రత్యేకమైన ఇంటెన్సిటీ, గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లే ఎలా ఉంటాయో తెలిసిందే. అదే స్టైల్‌లో ఈ సినిమా కూడా పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపొందనుందని టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రం ద్వారా రామ్‌ను పూర్తిగా కొత్త కోణంలో చూపించేందుకు దర్శకుడు ప్రయత్నిస్తున్నాడని తెలుస్తోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు మరో పెద్ద ప్లస్ పాయింట్ మ్యూజిక్. ప్రస్తుతం సౌత్ ఇండియాలో టాప్ మ్యూజిక్ డైరెక్టర్‌గా దూసుకుపోతున్న అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారని సమాచారం. అనిరుధ్ అందించే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సాంగ్స్ సినిమాకు ప్రత్యేక హైప్ తీసుకురావడం ఖాయం. రామ్ ఎనర్జీకి అనిరుధ్ మ్యూజిక్ జతకలిస్తే థియేటర్లలో మంచి స్పందన రావడం ఖాయం అని అభిమానులు భావిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమాను రూపొందించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ రామ్ కెరీర్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలవొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. త్వరలోనే ఈ క్రేజీ కాంబినేషన్‌పై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మొత్తానికి, వరుస ఫ్లాప్స్ తర్వాత రామ్ తీసుకుంటున్న ఈ కొత్త నిర్ణయం ఆయన కెరీర్‌కు ఎంతవరకు మలుపుతిప్పుతుందో చూడాలి. కొత్త దర్శకుడి విజన్, అనిరుధ్ సంగీతం కలిసి రామ్‌కు మళ్లీ సక్సెస్ అందిస్తాయా అన్నది ఆసక్తికరంగా మారింది.

# 'రామాయణ్'లో రణ్‌బీర్ డబుల్ రోల్



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్ త్వరలోనే వెండితెరపై డబుల్ రోల్‌లో సందడి చేయబోతున్నారు. డైరెక్టర్ నితీష్ తివారీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణ్'లో రణ్‌బీర్ రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించనున్నట్లు స్వయంగా ఆయనే వెల్లడించారు. ఇటీవలే హనుమాన్ జయంతి సందర్భంగా విడుదలైన 'రామ గ్లింప్స్'పై సోషల్ మీడియాలో భారీ చర్చ నడుస్తోంది. ఈ గ్లింప్స్ విడుదలైన అనంతరం రణ్‌బీర్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఈ సినిమాలో తాను కేవలం శ్రీరాముడి పాత్ర మాత్రమే కాకుండా, విష్ణుమూర్తి మరో అవతారమైన మహర్షి పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు క్లారిటీనిచ్చాడు. దీంతో ఈ వార్త విన్న అభిమానులు తెగ సంబరపడిపోతున్నారు. శ్రీరాముడు ఒక అవతారమైతే, ఆయన కంటే ముందు వచ్చిన అవతారం పరశురాముడు. ఈ రెండు దివ్యమైన పాత్రలను ఒకే సినిమాలో చేసే అవకాశం రావడం నా అదృష్టం. ఈ రెండు పాత్రల బాడీ లాంగ్వేజ్, స్వభావాలు వేరు. సినిమా షూటింగ్‌కు ముందు ఒక సంవత్సరం పాటు ఈ రెండు క్యారెక్టర్ల మూలాలను, వాటి వెనకున్న ఆధ్యాత్మికతను అర్థం చేసుకోవడానికి చాలా కష్టపడ్డాను అని రణ్‌బీర్ పేర్కొన్నాడు. నమిత్ మల్హోత్రా దాదాపు రూ. 4000 కోట్ల భారీ బడ్జెట్‌తో రెండు భాగాలుగా నిర్మిస్తున్న ఈ సినిమాలో సీతగా సాయి పల్లవి, రావణాసురుడిగా కన్నడ స్టార్ యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఈ భారీ విజువల్ వండర్ మొదటి భాగం 2026 దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'ఎల్లమ్మ' దర్శకుడు వేణు సంచలన నిర్ణయానికి ఇదే కారణం..!






'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్... ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించబోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా... కథ మారుతూ ఉండటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం , భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు. బలగంతో గ్రామీణ భావోద్వేగాలను అద్భుతంగా చూపించిన వేణు... 'ఎల్లమ్మ'లో కూడా అదే మట్టి వాసనను తెరపై ఆవిష్కరించబోతున్నారు. ఈ సినిమా కూడా ఎమోషనల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. సంగీత దర్శకుడిగా ఎనలేని క్రేజ్ సంపాదించిన దేవి శ్రీ ప్రసాద్‌ని నటుడిగా ఎలా చూపిస్తారు? ఆయన పాత్రలో ఎంతవరకు ఒదిగిపోతారు? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలలు ఎప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయనే విషయం మనకు తెలిసిందే. ఈ క్రమంలో వేణు -- దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఏది ఏమైన , వేణు ఎల్దండి తీసుకున్న ఈ ధైర్యవంతమైన నిర్ణయం ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి. 'ఎల్లమ్మ' సినిమా ద్వారా దేవి శ్రీ ప్రసాద్ నటుడిగా కూడా ప్రేక్షకులను మెప్పిస్తారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ప్రభాస్‌తో ఆదిత్య ధర్ మూవీ





'ధురంధర్ 2'ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామీ సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హైవోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను రూపొందిస్తున్నారని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండి, సూర్యకు ఉన్ననటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రభాస్, సూర్య కాంబినేషన్ నిజమైతే ఇది ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక క్రేజీ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని ఫ్యాన్స్ ఇప్పటికే అంచనాలు పెంచుకుంటున్నారు. ఇక అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.

# వారాణాసిలో మరో బాలీవుడ్ నటి?




మహేష్ బాబు హీరోగా రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెర కెక్కుతున్న అడ్వెంచర్ ఎపిక్ 'వా రణాసి'. ఈ చిత్రాన్ని రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఐమ్యా క్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అం దిస్తున్న ఈ సినిమాలో పృథ్వీ రాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తుండగా, ఆర్. మాధవన్ కూడా ఒక కీలక పాత్రలో కనిపి ంచబోతున్నారు. ఇక ఈ మూవీ పై రోజుకో ఆసక్తికర వార్త బయ టకు వస్తోంది. ప్రస్తుతం హైదరా బాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో వేసిన భారీ వారణాసి సెట్‌లో మహేష్ బాబు (రుద్ర), ప్రియాంక చోప్రా (మందాకిని)లపై కీలక సన్నివేశాలను రాజమౌళి చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్ ముగియ గానే ఒక గ్రాండ్ సాంగ్ షూటింగ్ జరగనుందని, అందులో

మహేష్ బాబు సరసన నటించేందుకు మరో బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌ను చిత్రబృందం సంప్రదించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రియాంక చోప్రా తన పాత్ర కోసం ఒక అదిరిపోయే డ్యాన్స్ నెంబర్ ఉండాలని కోరగా, ఈ స్పెషల్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సమాచారం. ఇక హాలీవుడ్ స్థాయి విజువల్స్ కోసం అంటార్కిటికా వంటి లొకేషన్లలో కూడా షూటింగ్ జరిపిన జక్కన్న, ఈ స్పెషల్ సాంగ్‌ను విజువల్ వండర్‌గా తీర్చిదిద్దబోతున్నారట. 2027న ఉగాది కానుకగా విడుదల కాబోతున్న ఈ చిత్రం, భారతీయ సినిమా చరిత్రలో సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# సినిమాల్లోకి దేవయాని కూతురు.. తెలుగు 'కోర్టు' రీమేక్‌తో ఎంట్రీ!







ఒకప్పటి ప్రముఖ నటి దేవయాని వారసురాలు సినీ రంగ ప్రవేశం చేస్తున్నారు. ఆమె చిన్న కుమార్తె ప్రియాంక రాజ్ కుమారన్ నటిగా తన ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారు. విశేషమేమిటంటే.. ఆమె తొలి చిత్రం 2024లో తెలుగులో వచ్చిన 'కోర్టు' సినిమాకు తమిళ రీమేక్ కావడం. పోక్సో చట్టంపై అవగాహన కల్పించే సామాజిక సందేశంతో ఈ చిత్రం రూపొందుతోంది. తెలుగు సినిమా 'కోర్టు' ఆధారంగా తమిళంలో 'రంజన్: ది అడ్వకేట్' పేరుతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు త్యాగరాజన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ఆయన కుమారుడు జీన్స్ ప్రశాంత్ కథానాయకుడిగా నటిస్తున్నారు. తెలుగు మాతృకలో శ్రీదేవి పోషించిన కథానాయిక పాత్రను ప్రియాంక పోషించనుంది.

ఈ సినిమా ప్రారంభోత్సవం సోమవారం చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ చిత్రంతోనే నిర్మాత ఎస్. కదిరేశన్ కుమారుడు హరి కూడా నటుడిగా పరిచయం అవుతుండటం గమనార్హం. తెలుగులో హర్ష్ రోషన్ పోషించిన పాత్రను హరి చేయనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన దేవయాని, తన కుమార్తెను చిత్ర పరిశ్రమకు పరిచయం చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. తన కూతురు తప్పకుండా రాణిస్తుందన్న నమ్మకాన్ని ఆమె వెలిబుచ్చారు. ఈ వేడుకకు నటుడు విశాల్, దర్శకుడు వెట్రిమారన్ వంటి ప్రముఖులు హాజరయ్యారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది.

# అట్లీ, అల్లు అర్జున్ మూవీ పోస్టర్ విడుదల




అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. 'ఎఎ22ఎక్స్ 6'గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం దీని టైటిల్‌ను ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలుపుతూ టీమ్ పంచుకున్న పోస్టర్ అందరిలో ఆసక్తి కలిగించింది.

సాధారణంగా టైటిల్ ప్రకటన అంటే హీరో లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను పంచుకుంటారు. కానీ టీమ్ మాత్రం జంతువు పంజా ఉన్న పోస్టర్‌ను షేర్ చేసింది. దీంతో ఈ సినిమా థీమ్‌పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ మూవీగా ఇది ముస్తాబవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

Printed by Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY,
Printed at and Published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY.